# ముందుమాట

మన జీనితానికి దేవుని మాటలే పాఠాలైతే... ఆ మాటలే పాటల రూపంలో మన ముందుంటే ఇంకా ఎంతో సులభంగా ఉంటుంది కదూ! అందుకే ఎంతో మంది భక్తులు ఎన్నో కీర్తనలు వ్రాసి మనకందించారు. దేవుడు కూడా మోషేగారిని ఒక కీర్తన వ్రాసి సాక్షార్థమై ఇశ్రాయేలీయులకు నేర్పించమన్నట్టుగా మనం బైబిల్లో చూడగలం (ద్వితియో 31 19).

అదే రీతిగా ఈ తరంలో దేవుడిచ్చిన ఈ చిన్న జీవితంలో ఆయన మాటలు సమాజానికి అందించాలన్న ఒక ప్రయత్నంలో భాగంగా...
ఆ మాటలు పాటల రూపంలో కూడా అందించుటకు దేవుడు చూపిన కృప కొరకు ఆయనకు కృతాజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. ఈ పాటలకు మధురమైన సంగీతాన్ని అందించిన సహెూదరుడు **మేరా రాబర్ట్** గారికి కృతజ్ఞతలు.

ఈ పాటల ద్వారా ప్రతి ఒక్కరు దేవునికి మరింత దగ్గర కాగలరని ఆశిస్తూ... అందిస్తున్న ఈ చిరు ప్రయత్నమే "**క్రీస్తు సందేశాత్మక ఆత్మీయ గీతాలు**". ఆలోచించి, ఆచరించగలరని ఆకాంక్షిస్తూ...

ప్రభువునందు మీ సహోదరుడు

**ఆర్. వంశీ**

క్రీస్తు పరిచారకుడు

పాట - 1

# సంఘానికి ప్రభుక్రీస్తు

పల్లవి : సంఘానికి ప్రభుక్రీస్తు యేసే
సర్వాధికారి శిరస్సే
దివినుండి భువికొచ్చి తానే
కొన్నాడు తన ప్రాణమిచ్చే ॥ సంఘానికి ॥

1. పరిచారం చేయించుకొనుటకు - తాను రాలేదని చెప్పి
సేవ చేయుటకు - వచ్చేనని / తానొచ్చేనని (2)
చేసి చూపి - మాదిరినిచ్చి
మార్పునొందమని - తెలియజేసెన్ (2) ॥ సంఘానికి ॥

2. తండ్రితో పరలోకమునందు - ఉండుట విడువలేనిదనీ
తలచక తనను తాను - తగ్గించుకొని (2)
నరుని పోలిక - లోనె తాను
దాసునిగను - రిక్తుడాయెన్ (2) ॥ సంఘానికి ॥

3. పరలోకం అందున్నవారు - భూమి మీదున్నవారు
భూమి క్రిందున్నవారు - ప్రతి ఒక్కరు (2)
ప్రభు యేసుక్రీస్తుకు - తలదించునట్లు
తండ్రి తనను - హెచ్చించెను (2) ॥ సంఘానికి ॥

పాట - 2

# ఒకనాటి ఒంటరితనములో

పల్లవి : ఒకనాటి ఒంటరితనములో - పుట్టినది ఒకరికి - ఈ ప్రేమ
నరులెవ్వరు పుట్టకముందే - కలిగినది ఒకరిలో - ఈ ప్రేమ
తలిదండ్రులు లేనినాడే - విరజిమ్మినది జలధారవలే - ఈ ప్రేమ
అదే తొలిప్రేమ - అదే తండ్రి ప్రేమ (2) ॥ ఒకనాటి ॥

1. ఆదియందు సృష్టిని - సృష్టించిన ప్రేమ
ఆశలతో ఆదామును - కలిగించిన ఆ ప్రేమ (2)
నరులందరికీ - జన్మనిచ్చిన - ఆ దేవుని ప్రేమ
అడుగకముందే - వారి అవసరమెరిగిన ప్రేమ (2)
ప్రకృతి ద్వారా - వారి అవసరాలు తీర్చిన ప్రేమ ॥ ఒకనాటి ॥

2. మనిషి పాపిగా - మారిన స్థితిలో
తన జ్యేష్ఠ కుమారుని - పంపిన ప్రేమ (2)
ఆ మొదటివాడు - క్రీస్తే
ప్రాణమిచ్చెను - ఇది ప్రేమ
పరమ తండ్రి పరలోకములో - క్రీస్తుకు నేర్పిన ప్రేమ (2)
తన బ్రతుకునందు లోకములో - క్రీస్తేసుడు చూపిన ప్రేమ
॥ ఒకనాటి ॥

3. సర్వసత్యము - చూపించుటకు -
పరిశుద్ధాత్మను - పంపిన ప్రేమ
సత్యవాక్యము - ఇచ్చిన ప్రేమ
ఇది లోకమెరుగని ప్రేమ - లోకమెరుగవలసిన ప్రేమ (2)
క్రీస్తును కలిగిన క్రైస్తవుడు - చూపించవలసిన ప్రేమ ॥ ఒకనాటి ॥

పాట - 3

# తన పితరుడు

రోహిత్ : అన్నయ్యా! అన్నయ్యా! ఈ కోతులను చూస్తుంటే మిమ్మల్ని ఒకటి అడగాలని ఉంది అన్నయ్యా. మా చదువుల్లో మనిషి ఒక కోతి నుండి వచ్చాడని మేము చదువుకున్నాం అన్నయ్యా. ఇది నిజమా అన్నయ్యా?

ప్రణీత్ : అంటే మా పితరుడు.... ఒక కోతా అన్నయ్యా?

చక్రవర్తి : ఎవరైన మీ డాడి ఎవరని అడిగితే... మేము కోతి అని చెప్పాలా అన్నయ్యా?

రాజేష్ : ఆ మాట ఊహించుకోవడానికే... మాకు మనస్సు రావడం లేదు అన్నయ్యా!

సందీప్ : ఆ మాటే మాకు... అసహ్యం వేస్తోంది అన్నయ్యా!

హరీష్ : చెప్పండి అన్నయ్యా! నిజంగా మనమందరం కోతినుండి వచ్చామా అన్నయ్యా? చెప్పండి అన్నయ్యా!

అందరు : అవును అన్నయ్యా! చెప్పండి అన్నయ్యా! ప్లీజ్ అన్నయ్యా!

బ్రా॥ వంశీ : ఓకే ఓకే ఓకే - అయితే వినండి!

క్రాంతి : అన్నయ్యా! ఇది పాఠమా? లేదా పాటనా?

బ్రా॥ వంశీ : ఇది పాఠమున్న పాట - పాటగా ఉన్న పాఠం

స్మరణ్ : ఎక్సలెంట్ అన్నయ్యా!

నిఖిల్ : అయితే పాడండి అన్నయ్యా! మాకు వినాలనుంది.

సంపత్ : అన్నయ్యా! మేము కూడా మీతో కలిసి పాడవచ్చా?

బ్రా॥ వంశీ : ఓ... షూర్!

పల్లవి : తన పితరుడు - వానరుడని
ఏ నరుడు - చెప్పగలడు?
మనిషి మాంసము - జంతు మాంసము ఒక్కటగునా?
పక్షి మాంసము - చేప మాంసము ఒక్కటేనా? (2)
బుద్ధిలేని మాటలన్నీ - బడి పిల్లల పాఠాలా?

॥ తన పితరుడు ॥

1. అడవి జంతు(వు)లు, ప్రాకు పురుగులు, పశు(వు)లు, పక్షులు, నీటి జీవులు
వాటి వాటి జాతిబట్టి - దేవుడన్నిటిని కలుగజేసెను (2)
సృష్టికర్తయే జాతులనుగా - విభజించి చేసెనే
కనీస జ్ఞానము విడిచి నరుడు - వానరునీ - చూసెనే (2)

॥ తన పితరుడు ॥

2. కోతులన్నీ నరులు అయితే - కోతులే ఇక ఉండకూడదు
కోతి నీకు బంధువయితే - వరుసలెందుకు కలుపకూడదు?
బ్ర. ఆంథోనిరెడ్డి : ఓయ్! నాతో పెట్టుకోకు - నేను పులి బిడ్డను
పెద్దపులికి ముద్దు బిడ్డనని - గొప్ప చెబుతావు
కోతియే నీ తండ్రి అయితే - కోతలిక ఎందుకు? (2)

॥ తన పితరుడు ॥

3. పెరటిలోన అరటినుండి - మామిడెన్నడు పుట్టలేదు
కోతి నుండి నరుడు పుట్టెనని - చెప్పువాడికి బుద్ధిలేదు (2)
కోతి రక్తము నరునికిస్తే - కోలుకోగలడా?
నరుని రక్తము కోతికిస్తే - మేలుకోగలదా? (2)

॥ తన పితరుడు ॥

సిద్ధు : అలాగైతే మనందరికీ... నిజమైన తండ్రి ఎవరు అన్నయ్యా?
కింగ్‌సన్ : ఆ తండ్రి గురించి చరిత్రలో... ఎవరైనా చెప్పారా అన్నయ్యా?
బ్రా॥ వంశీ : ఊ.... చెప్పారు.
రాజు : ఎవరన్నయ్యా ఆయన?
ప్రవీణ్ : ఆ తండ్రి గురించి, ఆయన గురించి చెప్పిన ఆ మహనీయుని గురించి కూడా మాకు చెప్పండి అన్నయ్యా!
బ్రా॥ వంశీ : తప్పకుండా!

చరణం 4 : పరమునుండి భూమి మీదికి - అడుగు పెట్టినవాడు యేసే
పరమ దేవుడే మనకు తండ్రని -
తెలియజేసిన వాడు ప్రభువే (2)
సత్యవాక్యము స్వీకరించి - కనులు తెరవుము
సమాధికెళ్ళేలోగా నీవు - నిజాన్ని నమ్ముము (2)
॥ తన పితరుడు ॥

నెహెమ్యా : కోతి నుండి మనిషి వచ్చాడన్నమాట... కథనే కదన్నా?
దీన దయాలన్ :ఇది కదమట్టమ్ ఇల్ల తంబీ, ఇది పెరియ జోకూడ (తమిళ్ డైలాగ్)
నెహెమ్యా : ఆమవా? (తమిళ్ డైలాగ్)
విజయశాలి : అన్నా వాళ్ళిద్దరు ఏమి మాట్లాడుకున్నారన్నా?
కె. రాజేష్ : మనిషి కోతి నుండి వచ్చాడన్న మాట పెద్ద జోక్ అని మాట్లాడుకున్నారు తమ్ముడు.
బ్రా॥ వంశీ : వెరీ గుడ్. చక్కగా ఈ రోజు జూకి వచ్చి, మంచి పాఠమే నేర్చుకున్నారు. పదండిక! టైం అయింది.
కెవిన్ : Don't Cry చెల్లీ. God is our Father not Monkey.
All the Children : Smiling & Laughing...

పాట - 4

# బాల్యము అమూల్యమైనది

పల్లవి : బాల్యము - అమూల్యమైనది
బహుమానమే - ఇది సాటిలేనిది
పసితనంబే - పసిడిలాంటిది
పరునిజోలికి - వెళ్ళలేనిది ॥ బాల్యము ॥

1. తల్లిగా, తండ్రిగా - మిము చేసినది ఆ దేవుడే
తన బిడ్డనే మీ బిడ్డగా - మీకిచ్చినది ఆ దేవుడే (2)
తన కోసమే - నమ్మకముతో
పెంచుము - తన బోధలో (2) ॥ బాల్యము ॥

2. మొక్కగా ఉండగా - తప్పటడుగులు సహజమే
మ్రానుగా ఎదిగితే - తప్పటడుగులు సాధ్యమే (2)
నడక మాత్రమే - నేర్పకుండా
నడవడికనే - నేర్పుము (2) ॥ బాల్యము ॥

3. పసిబాలుడే ప్రభుయేసుడు - జ్ఞానమందును, వయసునందును
వర్ధిల్లగా రెండింటిలో - గమనించవా ఓ సోదరా / సోదరీ (2)
ప్రతి బాలుడే / బాలికే - ప్రభు యేసులా
ఎదిగితే - పరలోకమే (2) ॥ బాల్యము ॥

పాట - 5

# ఆరాధన నీవు చేయునది?

పల్లవి: (ఏ) ఆరాధనా... నీవు చేయునది...?
ఆవేదన... తండ్రిలో ఉన్నది (2)
ఏది నిజమైనది ? ఏది ఘనమైనది..?
ఏది సరియైన ఆరాధనా తెలుసునా...? ॥ ఆరాధనా ॥

1. వారానికే దినమొకటిని - ఆరాధనా కొరకే ఎన్నుకొని
పలుగోడలే కట్టుకొని - ఆరాధనా చోటే ఇది అనెదవు (2)
మహాకాశములే - పట్టజాలని దేవుడు
ఈ హస్తనిర్మాణములో ఉండునా...?
తన ఆలయమే - మన దేహముగా
తన హస్తముతో - తానే నిర్మించెనా...? ॥ఆరాధనా॥

2. పాపములో పడి నరులందరు - పరిశుద్ధతే కోల్పోయిరి
బ్రతుకిచ్చిన ఆ తండ్రికి - ఆవేదనే కలిగించిరి (2)
పరిశుద్ధునిగా ఓ క్రైస్తవుడా - బ్రతకాలి తన యెదుట తన చిత్తమే
తనకానందమే నీవు కలిగించితే - అది కాదా నిజమైన ఆరాధనా..?
॥ ఆరాధనా ॥

3. ఈయనే తన ప్రియపుత్రుడని - తనలోనే ఆనందం తనకుందని
నిజమైన ఆరాధనా తండ్రికి - క్రీస్తేసు ప్రభులోనే దొరికిందని (2)
తన మాటలనే నీవు పాటించితే - నిజమైన ఆరాధనా నీదిలే
పాటించకనే నీవు స్తుతియించితే -
ప్రభువా అని పిలచుట ఇది వ్యర్థమే
ఆ మాటలనే నీవు అందించితే - ఆత్మతో - సత్యముతో ఆరాధనే
ఆత్మలను రక్షించాలని - ప్రయత్నిస్తే ప్రతిరోజు ఆరాధనే
॥ ఆరాధనా ॥

పాట - 6

# ఆఖరి క్షణం

పల్లవి : ఆఖరి క్షణమొకటి - ఈ బ్రతుకులో
ఆగును నీ కొరకు - ఏ దినమో
ఆఖరి శ్వాసొకటి - ఈ యాత్రలో
ఆగును ఒక క్షణము - ఏ గడియో
ఇది చెప్పలేనిది - చెప్పిరానిది
చెప్పలేనిది - ఇది - చెప్పిరానిది (2) ॥ ఆఖరి ॥

1. ఒంటరిగా వచ్చావు - అందరితో బ్రతికావు
నిన్ను కన్నవారే నీకు - ప్రాణదాతలన్నావు (2)
తలిదండ్రులే ఇద్దరు - కనినా
(నిను) ఆపలేరు - ఆ క్షణము (2)

అ.పల్లవి : గుండె చప్పుడు ఆగక ముందే - తెలుసుకో ఓ నిజాన్ని
ఆఖరి గడియే రాకముందే - తెలుసుకో ఓ సత్యాన్ని (2)
॥ ఆఖరి ॥

2. అన్నదమ్ములు అందరు నీకు - అండదండలన్నావు
తోడబుట్టినవారే నీకు - తోడు నీడ అన్నావు (2)
అభిమానులే ఎందరో వున్నా - (నిను) ఆపలేరు ఆ క్షణము (2)

అ.పల్లవి : గుండె చప్పుడు ఆగక ముందే - తెలుసుకో ఓ నిజాన్ని
ఆఖరి గడియే రాకముందే - తెలుసుకో ఓ సత్యాన్ని (2)
॥ ఆఖరి ॥

3. కట్టుకున్న వారితో నీవు - కలసి విడువనన్నావు

నీవు కన్నవారే నీకు - కంటిపాపలన్నావు (2)

నీ వారే ఎందరో వున్నా - (నిను) ఆపలేరు ఆ క్షణము (2)

అ.పల్లవి : గుండె చప్పుడు ఆగక ముందే - తెలుసుకో ఓ నిజాన్ని

ఆఖరి గడియే రాకముందే - తెలుసుకో ఓ సత్యాన్ని (2)

॥ ఆఖరి ॥

4. ఆత్మవైన నీవు - విడవాలి మట్టి దేహమును

ఆత్మ అయిన ఆ దేవుడు - చేశాడు నీకు పరమును (2)

చేరాలి నీవు ఆ లోకము - ప్రభుయేసే దీనికి మార్గము (2)

అ.పల్లవి : గుండె చప్పుడు ఆగక ముందే - తెలుసుకో ఈ నిజాన్ని

ఆఖరి గడియే రాకముందే - తెలుసుకో ఈ సత్యాన్ని (2)

॥ ఆఖరి ॥

పాట - 7

# దేవుని లెక్కలు

పల్లవి : మనిషి జీవితం - లెక్కల మయం
లెక్కపెడతాడు - ప్రతీది ప్రతిక్షణం
వేసవిలో లెక్కిస్తాడు వేడిని - చలి కాలంలో కొలుస్తాడు చలిని
గాలి వేగాన్ని, భూమి వేగాన్ని - సూర్య చంద్రుల మధ్య దూరాన్ని
పట్టువదలక లెక్కగట్టి చెబుతాడు - తుదకు లెక్కలలో
లెక్కలలో మేధావులుగా - లెక్కలలో మాంత్రికులుగా
ఒకరికొకరు బిరుదులిచ్చి - అవార్డులతో సత్కరించి
ఒక్కడైన ఆ సృష్టికర్తను - లెక్కచేయక బ్రతుకుచున్న ఈ మనిషికీ...
తెలియాలీ ఈ లెక్కలు - ఇవే దేవుని లెక్కలు

అ.పల్లవి : దేవుని లెక్కలు - ఇవి దేవుని లెక్కలు
దేవుని లెక్కలు - ఇవి దేవుని లెక్కలు (2)

1. దేవుడంటే - అంత అలుసా...?
నక్షత్రాల సంఖ్య - మరి/నీకు తెలుసా...? (2)
వాటికన్ని పేర్లు పెట్టి - లెక్కచొప్పున కట్లు గట్టి
సప్తర్షి తారలైనా - ఉపతారలు ఎన్నైనా... (2)
వాటికాలము సిద్ధపరచి - నిత్యశక్తితో వాటినన్ని (2)
వెలిగించువాడు, నడిపించువాడు, రప్పించువాడు - ఆ దేవుడే...
॥ దేవుని లెక్కలు ॥

2. నిను చేసినవాడు - దేవుడే
ఇది కాదనువాడు - మూర్ఖుడే (2)
నీ అవయవాల సంఖ్య - తెలుసు
నీ తలవెంట్రుకలెన్నో - తనకు తెలుసు
నీ దినములు - నియమించినవాడు...
ప్రతిక్షణము - నిన్ను గమనించువాడు (2)
(నీ) నోటి మాటలు అడుగుజాడలు - ఊహలన్నీ లెక్కగట్టి (2)
నిలబెట్టి నిన్ను - లెక్కలన్నీ - అడుగువాడు - ఆ దేవుడే
॥ దేవుని లెక్కలు ॥

3. ఒకనాటి బబులోను రాజు - బెల్షస్సరే తనను ఒక రోజు (2)
మెనే మెనే టెకేల్ - ఉఫార్సీన్ అన్న మాటతో
కొలిచాడు తనను - ఆ దేవుడు
మనకిది పాఠము నేడు (2)
వచ్చాడు క్రీస్తుగా తనయుడు - తానొక్కడే నీ (నిజ) రక్షకుడు (2)
యేసునందే - ఎవరికైనా - ఉన్నది - నిజ రక్షణే...
॥ దేవుని లెక్కలు ॥

పాట - 8

# వాక్యమే రూపమై

పల్లవి : వాక్యమే రూపమై - దేహమే దాల్చగా
సృష్టియే సాక్ష్యమై - పులకించెనే (2)
కన్యకే తల్లియై - నిలిచెనే సూచనై
దూతలే వార్తలై - నిలిచెరే నేలపై
సత్రమే లేనిదై - తొట్టియే ఊయలై
పాకయే పడకయై - మారెనే ప్రభునికై - వాక్యమే

1. శాస్త్రాన్ని ఎరిగుండి ఎందరో - వాక్యాన్ని తెలిసుండి అందులో
శాస్త్రులుగా తిరిగారు ప్రజలలో - యాజకులూ వున్నారు దగ్గరలో (2)
పేరున్న వారంతా - ఘనులైన వారంతా
పెద్దలుగా ఊరంతా - పిలిచారు జనులంతా
ఇంత ఉండైనా - చూడలేదు యేసునీ - వాక్యమే

2. తూర్పున వున్నారు కొందరూ - చూశారు ఒకరోజు తారను
చేశారు ప్రభుకొరకు యాత్రను - చేరారు వారు షాలేముకు (2)
పేరులేని వారైనా - ఊరుకాని ఊరైనా
హేరోదు రాజైనా - అడిగారు ఎవరైనా
జ్ఞానులుగా నడిచారు - ప్రభుయొద్దకూ - వాక్యమే

3. కాపరులు కాయుచుండె గొఱ్ఱెలు - రాత్రంతా పడుచుండి కష్టము
వారంతా చాల సామాన్యులు - విన్నారు సువర్తమానము (2)
వెనువెంటనే లేచి - ప్రభు యొద్దకు చేరి
వినిచూసినవాటినన్ని - ఊరంతా ప్రచురించి
మనకంతా మాదిరిగా - నిలిచారుగా - వాక్యమే

పాట - 9

# పదవుల కోసం

పల్లవి : పదవులకోసం ప్రాకులాడుట - నరునిది నైజమా?
పరుగులు తీసి గద్దెనెక్కుట - మనిషికి దాహమా? (2)
పరమ దేవుని మనసులోని - చిత్తమేమిటో ఎరుగకుండా
తోటివారిని పరిపాలించే - తత్వము న్యాయమా? (2)
- పదవుల

1. సృష్టికర్తయే చక్రవర్తిగా - పరమున వుండగా
మట్టిరాజుగా నిర్మోదు - ఎందుకు దండగ
పరిపాలకుడే పరమదేవుడని - ఆలోచించక
రాజుకోసమే సమూయేలుతో - చర్చలు ఎందుకిక?
రెహబాము నుండి - యరొబాము వరకు
స్వార్థంతోనే ఎందరో రాజులు - పరిపాలించ లేదా? (2)
- పదవుల

2. సంపాదనే ధ్యేయంగా - దోపిడియే అస్త్రంగా
అక్రమాలకు కేంద్రస్థానమై - రాజకీయమే మారిపోగా
లంచాలకు చేతులు చాపి - న్యాయము నీతిని నేలను కలిపి
ప్రజల సొమ్మును దోచుకుంటూ - తమ ఖజానాలను పెంచుకుంటే
న్యాయవంతుడైన దేవుడు - సేవలకులెందరినో పంపి
పదవులలోనే వున్నవారిని - హెచ్చరించలేదా? (2)
- పదవుల

3. పరమదేవుని జ్యేష్ఠపుత్రుడే - రాజుగ వచ్చెనుగా
పరిపాలకుడే పరిచారకుడై - సేవ చేసెనుగా
జెబదయి పిల్లలకిద్దరికీ - వారి తప్పులు చూపెనుగా
తక్కిన శిష్యులకందరికీ - పరిచారము నేర్పెనుగా
పదువుల కోసం ప్రక్కవారినే - వెన్నుపోటుతో చంపుతుంటే
ప్రజల కోసమే ప్రాణంపెట్టి - పద్ధతి నేర్పెనుగా (2)

- పదవుల

4 మధర్ థెరిస్సా, మండేలా - గాంధీ మహాత్ములెందరికో
స్ఫూర్తి ప్రధాతై చిరస్థాయిగా - నిలిచాడొక్కడే క్రీస్తేగా
అవసరమైనది శుభ్రతని - అత్యవసరమైనది హృదయశుద్ధని
మనసును మార్చే మాటలు ఎన్నో - ప్రపంచానికి ఇచ్చెనుగా
బ్రతుకును మార్చి పరముకు చేర్చే - శక్తిమంతుడే క్రీస్తు యేసని
రాజుగా నీవు స్వీకరిస్తే/చేర్చుకుంటే - నీకు/నీకే మేలు కాదా? (2)

- పదవుల

పాట - 10

# నిన్నటివాడా? మొన్నటివాడా?

సైమన్: అన్నయ్యా! మాకొక చిన్న Clarification కావాలి.

వంశీ : ఊ.... చెప్పండి నాన్నా!

నన్ని : మొన్న మేము క్రిస్మస్ సెలవులకు మా ఊరు వెళ్ళినప్పుడు, అక్కడ ఒక పాస్టర్ గారు క్రిస్మస్ మెసేజ్ చెబుతూ, యేసు ప్రభువు రెండు వేల సంవత్సరాల క్రితం "పుట్టాడు" అని చెప్పాడన్నయ్యా, అయితే Mike లో ఆయన చెప్పిన ఆ మాట విని బయట కొందరు మీ యేసు ప్రభువు రెండువేల సంవత్సరాల క్రితం పుట్టినవాడని మీ బైబిలే చెబుతున్నది. నిన్న మొన్నటి వాడిని మేమెందుకు నమ్మాలి? అని మమ్మల్ని అడిగారన్నా!

వంశీ : ఊ... Ok...!

రాజు : అయితే నిజంగా బైబిల్ దీని గురించి ఏమి చెబుతోంది అన్నయ్యా? మాకు కొంచెం వివరించండి.

వంశీ : Ok నాన్నా! యేసు ప్రభువు ఈ లోకంలో పుట్టినవాడు అన్నమాట శరీరాన్నినబట్టి వ్రాయబడినా, ఆత్మను బట్టి ఆయన అందరికంటే ముందటివాడని, మొదటివాడని అదే బైబిల్‌లోనే వుంది. అందువలన ఆయన 'పుట్టినవాడు' అనడం కంటే ఈ లోకానికి 'వచ్చినవాడు' అనుట సబబుగా ఉంటుంది.

సాగర్ : మరి చాలమంది ఆయన గురించి సరిగా తెలియకుండనే పండుగ చేసుకుంటున్నారు కదన్నా!

వంశీ : Yes, you are right. ఆయన ఎందుకు ఈ లోకానికి వచ్చాడో సరిగా తెలియకుండనే ఆ రాకడలోనిఉద్దేశం, విలువ తెలియకుండ పండుగ మాత్రం చేసుకుంటే, అది వ్యర్థమే కదా మరి!

నితీష్ : మరి ఆయన ఈ లోకానికి ఎందుకు వచ్చాడో ఇంకొంచెం వివరణ మాకు ఇవ్వగలరా? Please..

వంశీ : Sure. మరి వినండి.

కిషోర్ : అన్నయ్యా! మాట ద్వారా కాదు. Please, పాట ద్వారా తెలియజేయండి.

వంశీ : పాట ద్వారానా!!

అజయ్ : అవునన్నయ్యా! Please.

వంశీ : Ok.... Let me try.... నిన్నటివాడా? మొన్నటివాడా? ఎన్నటివాడూ యేసుడు? పుట్టినవాడా? వచ్చినవాడా? వాక్యంలోనే వుంది చూడు!.... ఆ.... అర్థమవుతుందా?

జెకర్యా : అర్థమవుతుందన్నయ్య. Kindly Continue.

వంశీ : ఆ... మరి నాతో కలసి మీరూ పాడాలి.

మహేష్: Sure అన్నయ్యా.

వంశీ : Right then. Let us start.

పల్లవి : నిన్నటివాడా? మొన్నటివాడా?
ఎన్నటివాడూ యేసుడు?
పుట్టినవాడా? వచ్చినవాడా?
వాక్యంలోనే... వుంది చూడు! (2)

అ.పల్లవి : క్రిస్మస్‌లోని సందేశము.... ఆలోచిస్తే సత్యము
ఎరుగకపోతే అర్థము.. పండుగ చేస్తే వ్యర్థము! (2)

1. పూర్వ కాలమందు - తన సృష్టి ఆరంభములోన
తండ్రి అయిన దేవుడు - యేసునాథునినే కనెను (2)
సృష్టిలోని వస్తువులకు ముందే - పుట్టినవాడు యేసుడే
ప్రధానశిల్పిగా పనిచేసినవాడు - ఆ ప్రభువే (2)
అప్పటివాడిని ఇప్పటివాడని - అనుకుంటే పొరపాటే
అందరికంటే ముందటివాడని - తెలుసుకుంటే దిద్దుబాటే
- క్రిస్మస్‌లోని

2. తండ్రి మనసును తెలుపుటకు - తన ఆశలనే ప్రకటించి
తన గుణములనే ప్రకటించుటకు - యేసు దేవుడు/దేవుడే వచ్చెను(2)
అపవాది క్రియలను లయపరచుటకే - పాపులనూ రక్షించుటకే
సాతాను రాజ్యం చూపించుటకే - తన రాజ్యాన్ని స్థాపించుటకే (2)
వచ్చినవాడిని పుట్టినవాడని - అనుకుంటే పొరపాటే
అందరికంటే ముందటివాడని - తెలుసుకుంటే దిద్దుబాటే
- క్రిస్మస్‌లోని

3 సున్నతిగలవారందరిని - సున్నతిలేని వారందరని
ఒక్కటిగా కలుపుటకు - దైవకుమారుడు వచ్చెను (2)
ధర్మశాస్త్రమనే చెరనుండి - యాకోబు పిల్లలకందరికి
విడుదలనూ కలుగజేసి - సిలువలోన కొట్టివేసి (2)
బలి కావడానికి వచ్చినవాడని - ఎరుగకపోతే పొరపాటే
అందరికంటే ముందటివాడని - తెలుసుకుంటే దిద్దుబాటే
- క్రిస్మస్‌లోని

4 మంటి దేహములో వుండి - పాపములేని వారముగా
బ్రతకవచ్చని చూపించుటకు - వచ్చినవాడు యేసుడే (2)
ఆఖరి దినములనారంభించి - చివరి ఘడియను మ్రోగించి
సత్యాన్ని స్థాపించి - వాస్తవాలను బోధించి (2)
రక్షించడానికి వచ్చినవాడని ఎరుగకపోతే పొరపాటే
అందరికంటే ముందటివాడని - తెలుసుకుంటే దిద్దుబాటే
- క్రిస్మస్‌లోని

**Closing Dialogues:**

దినేష్ : చాలా Thanks అన్నయ్యా! ఈ పాట ద్వారా మాకు మంచి వివరణ ఇచ్చారు.

మెషెక్: క్రీస్తు రాకలోని పరమార్థం ఇదన్నమాట!

వంశీ : ఊ...అవును మరి! కాకపోతే మనకోసం ఇంత బాధ్యత తీసుకున్న ఆయనకోసం... మనం కూడా బాద్యతకలిగి ఆయనకిష్టులుగా జీవించాలి. అలా జరిగితే మన జీవితాలలో ప్రతి రోజూ ఒక క్రిస్మస్ పండుగే!

పాట - 11

# నిత్యలోకంలో

పల్లవి : నిత్య లోకంలో - మహారాజు బిడ్డగా
తండ్రి ఎదుట ప్రియునిగా - యేసు ఉండెను
నరుల కోసమే - దు:ఖ మనసుతో
చింత కలిగి వేదనతో - ఇలకు వచ్చెను (2)
తెలుసా .... ఓ నేస్తమా?
వినుమా .... ఇది నేడు మిత్రమా! (2) - నిత్య లోకంలో

1. దూరముగా నుండి - నీ నాథుని ఎరుగలేక
పాపముతో నిండి - నీ పరిస్థితి గుర్తించక (2)
ఎన్నాళ్ళీ మట్టిలోకంలో - ఇంకెంత మోసపోతావు?
ఎన్నేళ్ళీ మాయలోకంలో - ఇంకెంత నష్టపోతావు? (2)
- నిత్య లోకంలో

2. దగ్గరనే ఉన్నా - ప్రభు యేసు మనసు ఎరుగలేక
దోనెలోని శిష్యులవలెను - మరియు మార్తాలా నీవున్నావా? (2)
గాలీ తుఫానును చూచి - బెదిరి విశ్వాసం కోల్పోయావా?
పనులెన్నో విస్తారంగా - కలిగి దూరంగా నీవున్నావా? (2)
- నిత్య లోకంలో

3 దీపము ఉండగనే - నీ ఇల్లు చక్కబెట్టుకో
ఆత్మ ఉండగనే/దేహాన్ని విడువక ముందే
నీ హృదయాన్ని శుద్ధిచేసుకో (2)
క్రీస్తేసుని రక్తములోనే - నీ పాపములు కడిగివేసుకో
ఈ లోకాన్ని ఆశించకనే - పరలోకాన్ని స్వతంత్రించుకో (2)
- నిత్య లోకంలో

పాట - 12

# అందరిలో ఒకడు

Opening Lines:

అర్థము లేని మాటలు... ఎన్నో నీవు విన్నా
మోసపోకుమా... ఓ ... మిత్రమా...
కలతే... నీవు చెందకూ... ఓ... నేస్తమా!!

పల్లవి: అందరిలో ఒకడు కాదు - నువ్వు నమ్మిన క్రీస్తుడు
అందరికీ ఒక్కడే నేను/మనము నమ్మిన యేసుడు (2)
పరమ తండ్రిని చేరుటకు - మార్గము నీకు/మనకు క్రీస్తేసే (2)
ప్రవక్తలందరు చరిత్రలో - చెప్పిన సత్యము మనకు ఇదే (2)
- అందరిలో

1. లోకములోని జనములన్నియు - అబ్రాహాము సంతానము వలన
దీవెనతోనే నింపబడునని - వాక్యమందు లేదా?
అనేకులగూర్చి చెప్పినట్టుగా - **సంతానములు** అనే చెప్పక
ఒక్కడి గూర్చే చెప్పినట్టుగా - **సంతానమని** వాక్యముందిగా?
ఆ ఒక్కడు మాత్రము క్రీస్తు యేసని - ఆయనలోనే రక్షణుందని
ముందే తెలిసిన అబ్రాహాము - మిగులానందించలేదా? (2)
ప్రవక్తగానే వుండి కూడా - క్రీస్తు కొరకే ఎదురు చూసిన
అబ్రాహాము కంటే క్రీస్తే - గొప్పవాడు కాడా?
- అందరిలో

2. అల్పకాలము పాపభోగము - కోరుకొనుటకంటే
క్రీస్తు విషయమై నింద గొప్పని - తలచెను మోషే
కష్టమైనా కొద్దికాలము - శ్రమలను ఓర్చితే
క్రీస్తుతోనే వుండవచ్చని - నడిచెను తానే
కలుగబోవు ఈ భాగ్యముకంటే - మించినదేదీ తనకు లేదని
పొందబోవు బహుమానమునందే - మనసుపెట్టేనీ నాయకుడే (2)
ప్రవక్తగానే వుండి కూడా - క్రీస్తుకొరకే ఎదురుచూసిన
మోషేకంటే క్రీస్తు యేసుడే - గొప్పవాడు కాడా? - అందరిలో

3. మూలపురుషుడు దావీదు - వ్రాశాడెన్నో కీర్తనలు
ప్రవచించాడు ప్రవక్తగా - యేసుని బలియాగమును
యేసుక్రీస్తే తనకు రాజని - చెప్పెను ఈ రాజు
ఇదే మాటను గుర్తు చేసెను - ప్రభువే ఒక రోజు
దానియేలు, యెహెజ్కేలు - హోషేయ, యిర్మీయా
హనోకు నుండి మలాకీ వరకు - క్రీస్తును గూర్చే చెప్పలేదా? (2)
ప్రవక్తలై వుండి కూడా - క్రీస్తు కొరకే ఎదురు చూసిన
వీరికంటే క్రీస్తు యేసుడే - గొప్పవాడు కాడా? - అందరిలో

పాట - 13

# మహిమ లోకాన్నే

పల్లవి : మహిమ లోకాన్నే తాను - వదిలె నీ/మన కోసమే
చెలిమి నీతోనే/మనతోనే చేయ - వచ్చె నీ/మన కోసమే
ప్రేమతో మనలనే - తానే పిలిచెగా
చాలదా ఇంకనూ - ధన్యతే ముందికా? (2) - మహిమ

1. చేపలను పట్టుచూ - జాలరిగ వుండేనుగా
నూతన పనిలోనికి - పేతురును పిలిచాడుగా
చెట్టెక్కి కూర్చున్నది - సుంకరి జక్కయ్యేగా
క్రిందుండి పిలిచినది - ఆ రోజు యేసయ్యేగా
చాలదా ఇంకనూ - ధన్యతే ముందికా? (2) - మహిమ

2. సంఘాన్ని హింసించుచూ - హింసకుడై వుండెగా
కరుణించి తన ప్రేమతో - సౌలును పిలిచాడుగా
ప్రయాసపడువారిని - బారము మోయువారిని
విశ్రాంతినిత్తునని - పిలిచాడు ప్రతివారిని
చాలదా ఇంకనూ - ధన్యతే ముందికా? (2) - మహిమ

3. నీకున్న ఈ జీవితం - ఇది కాదు నీకు శాశ్వతం
నీకుంది ఒక వాగ్ధానం - నిత్యజీవమదే శాశ్వతం
క్రీస్తేసే నీకు మార్గము - లేరెవ్వరు నీకు శరణము
తెరిచుంది నీకు ద్వారము - అవకాశముంది ఇంకనూ
చాలదా ఇంకనూ - ధన్యతే ముందికా? (2) - మహిమ

పాట - 14

# ఆదుకొనలేని దానిగా

పల్లవి : ఆదుకొనలేని దానిగా - యెహోవా చేయి కురచవ్వలేదు (2)
మన పాపములే - మన దోషములే (2)
అడ్డముగ వచ్చేగా - నిజంగా (2)

1. పరిశుద్ధాత్ముని శక్తితో - గర్భము దాల్చెను మరియేగా
అనుమానముతో యోసేపు - విడనాడాలని తలచెనుగా
గర్భమునున్నది - రక్షకుడేసని
పాపమునుండి - రక్షించువాడని
తెలిపెను దూత - ఇది సువార్త
ఎప్పటికీ ఇదే - నిజ సువార్త - ఆదుకొనలేని

2. పరలోక తండ్రికి పిల్లలై - పాపము చేసి దూరమై
మహిమను పొందే భాగ్యమే - పొందలేని దోషులై
అర్హతలేని వారముగా వుంటే - యోగ్యతలేని వారముగ వుంటే
మధ్యవర్తిగా - వచ్చెను క్రీస్తుగా
క్రీస్తుని నమ్మితే - స్వర్గము నీదేగా - ఆదుకొనలేని

పాట - 15

# ఇది ఆనందమే

పల్లవి : ఇది ఆనందమే - ఇది సంతోషమే
ఇది మహా భాగ్యమే - ఇది మన భాగ్యమే (2)
నశించిపోయే ఆత్మలనన్నీ - రక్షించుటకే క్రీస్తు వచ్చెను
పాపము నుండి రక్షించుటకే - రక్షకుడేసే భువికేతెంచె
(క్రీస్తు) రాకలోని పరమార్థం - మనిషికి తెలియాలి
రాకలోని ఉద్దేశం - మనిషికి తెలియాలి (2)
- ఇది ఆనందమే

1. రొట్టెలు భుజియించి - తృప్తిపొందుటకే
ప్రభువును వెదకుచూ - జనులొచ్చిరి
శరీర అవసరాలు - తీర్చుకొనుటకే
యేసుని యొద్దకు - ప్రజలొచ్చిరి (2)
మీకు క్షయమైన ఆహారం - మాత్రం కాదు
అక్షయమైనాహారం - కావాలని (2)
అది వాక్యమేనని - తానే దయచేయునని
ఇందుకోసమే తండ్రి - తనను పంపెనని చెప్పే
- ఇది ఆనందమే

2 రోగులనెందరినో స్వస్థపరచి - ఎవరికి చెప్పవద్దనీ చెప్పెను
వద్దని చెప్పినా మాటే వినక - అదియే ప్రకటిస్తూ వారు వెళ్ళిరి (2)
ఇక జనుల యొద్దకు తాను వెళ్ళలేక -
వెలుపల అడవిలో నివసించెను (2)
మనకు రోగము కాదని - పాపమే సమస్యని
పాపము నుండే మనము - బయట పడాలని చెప్పె
- ఇది ఆనందమే

3 పాపము వలన వచ్చు జీతము -
రెండవ మరణమని తెలుసుకొనుము
పాపముతోనే కన్నుమూస్తే -
నరక శిక్ష తప్పదని గ్రహియించుము (2)
రోగము కంటే పాపమే ఘోరమని -
రోగికాదు పాపికే నరకముందని (2)
ఇకనైనా గ్రహియించి - సత్యాన్ని స్వీకరించి
రక్షణ కొరకే - ఇకనైనా ప్రయత్నించు
- ఇది ఆనందమే

# పాట - 16
# ఎవ్వరు నిన్ను

పల్లవి : ఎవ్వరు నిన్ను పంపారీ లోకాన? -
చెబుతా నీవు వింటావా చిన్ని నాన్నా?
నవ్వుతూ నా ఒడిలోన - మరువకు నీ మదిలోన (2)
కథ కాదు నాన్న - (ఇది) నీ గాథ నాన్న (2)
॥ ఎవ్వరు ॥

1. ముద్దు ముద్దు బుగ్గలను - చిన్ని చిన్ని పెదవులను
మిణుకు మిణుకు కళ్ళను - నీకిచ్చినది ఎవరు?
అమ్మ కడుపులో నిన్ను - బొమ్మకన్న ముచ్చటగా
కమ్మనైన చేతులతో - నిన్ను చేసినది ఎవరు?
అమ్మగా/అమ్మైన నేను కాదు - ఎవ్వరికిది చేత కాదు (2)
పరలోకపు నాన్నా - నిను చేసినదాయన
తన చేతులతోన - ఈ అమ్మ గర్భాన (2) ॥ ఎవ్వరు ॥

2. తేనె కన్న తియ్యనివి - పరమ తండ్రి మాటలు
చిట్టి తండ్రి నేర్చుకో - చెప్పకు సాకులు
చిన్ని చేతులు జోడించి - ముద్దు ముద్దు మాటలతో
కళ్ళు మూసి ప్రార్థించు ఎన్నడు మానకు
నాన్నగా/నాన్నైన నేను నీకు - చెబుతాను పారిపోకు (2)
పరలోకపు నాన్న - నీ ఆత్మకు నాన్న
దేవుడు ఆయన - నిను పంపినదాయన (2) ॥ ఎవరు ॥

3. ఆ... తండ్రి మాట మీరితే - హద్దు నీవు దాటితే
మాట నీవు వినకుంటే - కష్టము తప్పదురా
తప్పు చేసి ధైర్యంగా - ఒప్పుకోక నిలబడితే
వేషధారివై శిక్షకు - నీవు పాత్రుడవవుతావు
బాలుడిగా ప్రభుయేసు - సత్యమునే పలికెనెప్పుడు (2)
నీ మాదిరి ఆయన - నీ గురువే ఆయన
నీ రక్షకుడాయన - లేరెవ్వరు లోకాన (2)

॥ ఎవ్వరు ॥

పాట - 17

# అందమైన ఇంటికి

పల్లవి : అందమైన ఇంటికి - ఇల్లాలు దీపమే
ఇల్లాలుగా బాధ్యత - గొప్పదై ఉందిలే (2)
దేవుడే ఉపకారియై - నీకు పైనుండగా
స్నేహమే అపకారితో - నేరమే అవునుగా (2)

॥ అందమైన ॥

1. భర్తలేని సమయాన - అపకారితో స్నేహించి
విస్తరించి మాటలాడి - తప్పు చేసిన హవ్వను చూడు
వాగ్ధానము కొరకు చూడక - హాగరును చేర్చుకొని
తొందరపడి ముందుకెళ్ళిన - అబ్రాహాము, శారమ్మను చూడు (2)
లోకాశను చంపలేని - లోతుగారి భార్యను చూడు (2)

అ.పల్లవి : తప్పుచేసి ఇంటిని - కూల్చుకోకు సోదరి (4)

॥ అందమైన ॥

2. అసహ్యమైన ఆరాధనలో - మయకాను చూడు
యజమాని భర్తపై పెత్తనమున్న - దుష్టురాలు యెజబెలును చూడు
కొడుకుని చెడగొట్టుకొనిన - అతల్యాను చూడు
దేవుని పనికి అడ్డు తగిలిన - నోవద్యాను చూడు (2)
మంచి భర్త మనసే ఎరుగని - యోబు గారి భార్యను చూడు (2)

అ.పల్లవి : తప్పుచేసి ఇంటిని - కూల్చుకోకు సోదరి (4) ॥ అందమైన ॥

3. ఉన్న భర్తను వదిలేసి - హేరోదు యొద్దకు చేరిన
యోహాను లాంటి సేవకుండంటే - భయములేని హేరోదియ చూడు
సాతాను యొక్క ప్రేరేపణతో - భర్తతో కలసి అబద్ధమాడి
దేవుని పనికి ధారాళముగా - ఇవ్వలేని సప్పీరను చూడు (2)
గయ్యాళి తనమే నీకు కీడు - తగ్గింపు గుణమే మేలు చూడు (2)

అ.పల్లవి : తప్పుచేసి ఇంటిని - కూల్చుకోకు సోదరి (4)

॥ అందమైన ॥

4. యెహోవా దేవునికాత్మీయంగ - ఇశ్రాయేలు ప్రజలందరును
భార్యగవుండి ద్రోహము చేసిరి - పాతనిబంధన అంతటిలో
సంఘము క్రీస్తుకు భార్యగవుంటే - సంఘములోనే నీవుంటూ
లోకాన్ని ప్రేమించి ఆశిస్తే - నమ్మక ద్రోహివి నువ్వు కాదా? (2)
స్త్రీలకు మాత్రమే కాదిది - పురుషులు కూడా క్రీస్తు సంఘమే (2)

అ.పల్లవి : తప్పుచేసి జీవితాన్ని - కూల్చుకోకు సోదరా
తప్పు చేసి జీవితాన్ని కూల్చుకోకు సోదరీ (2)

॥ అందమైన ॥

బుద్ధి కలిగి ఇంటిని - కట్టుకో సోదరీ (4)

॥ అందమైన ॥

## పాట - 18
# నాయకుడు నీవే

పల్లవి : నాయకుడు నీవే నీ ఇంటికి - నావికుడు నీవే కుటుంబానికి (2)
ఇంటిలోన పనివారు ఎందరున్నా - భార్యతో పాటు పిల్లలున్నా (2)
దశను, దిశను చూపించి - నిర్దేశించు
దేవుని వాక్యాన్ని వారికుపదేశించు (2)

1. నేల మంటితో నిర్మించబడినది - దేవునిచేత పురుషుడే కదా!
నరునిలోనుండి నారిని తీసి - స్త్రీకి శిరస్సుగా భర్తనుంచెగా (2)
పండు తిన్నది - మొదట హవ్వైనా
పిలువబడినది - మొదట ఆదామేగా
భార్య బాధ్యత నీదేగా - దేవుని మనసే తనకు నేర్పాలిగా
॥ నాయకుడు ॥

2. దేవునియందు భయము, భక్తి కలిగి - విశ్వాస బ్రతుకునే కలిగి నోవహుండెగా
ప్రళయము నుండి తన ఇంటివారిని - రక్షించుకొనుటకు తాను సిద్ధపడెనుగా (2)
ఇంటివారి రక్షణకై - ఓడకట్టె నోవహే
ఇంటివారి శ్రేయస్సుకై - బోధచేసే అబ్రాహామే
ఇంటివారి రక్షణగూర్చే - బోధించే పౌలు, సీలే
ఇంటినే రక్షించుకొనే - చెరసాల నాయకుడే ॥ నాయకుడు ॥

2. పిల్లలనిచ్చి నిన్ను తండ్రిని చేసి - తన బోధలో వారిని పెంచమనెనుగా
యెహోషువ వలె నీ ఇంటి వారికి - యెహోవా దేవుని మార్గము చూపు (2)
త్రాగుడని, తిరుగుడని - లోకస్థుల స్నేహమని
మాదిరిగా వుండనిచో - దోషమని తెలుసుకో
క్రీస్తేసు బాటలోనే - నడుచుకుంటూ ఎప్పుడూ
మాదిరిగా కుటుంబాన్ని - ముందుండి నడుపుము
॥ నాయకుడు ॥

పాట - 19

# చక్కని బంధము

పల్లవి : చక్కని బంధము మీది - అన్నిటిలో ఘనమైనది
మానవ చరిత్రలోనే - ప్రథమ బంధమే ఇది (2)
పుట్టించిన దేవుడే - ఏర్పరచెను ఈ వ్యవస్థ (2) ॥ చక్కని ॥

1. పురుషునిగా, స్త్రీనిగా - మిము చేసినదీ దేవుడే
జత కలిపి క్రమముగా - కొనసాగమనీ ఆజ్ఞనే
ఇరువురి మనస్సులు ఒక్కటై - ఒక్కటిగా ఉండాలని
ఎవ్వరు ఎప్పుడు ఇద్దరినీ - వేరుపరచరాదని
ఆయన ఆజ్ఞను మీరక - బ్రతుకుటయే తన చిత్తమే
॥ చక్కని ॥

2. పురుషునిని తన పనికి - నియమించినది దేవుడే
పురుషునికి సహకారిగా - స్త్రీని ఇచ్చినది దేవుడే
ఆత్మీయంగొకరు పడిపోతే - మరియొకరు నిలపాలని
నిలబడుటకే కాని పడుటకు - మీరు కారకులు కాకూడదని
ఆయన ఆజ్ఞను మీరక - బ్రతుకుటయే తన చిత్తమే
॥ చక్కని ॥

3. తలిదండ్రులని మీ పెద్దలకు - విలవనిస్తూ సాగాలని
మీ తప్పులను మీ పెద్దలు - ప్రేమ కలిగి చూడాలని
మీ పిల్లలను తన బోధలో - తప్పకుండ పెంచాలని
సువార్త పనిలో అందరు - అలయక మీరు సాగుతూ
ఆయన ఆజ్ఞను మీరక - బ్రదుకుటయే తన చిత్తమే
॥ చక్కని ॥

పాట - 20

# సిలువ విలువే

పల్లవి : సిలువ విలువే నరులకే - అర్థమయ్యేదెప్పుడో!
విలువ తెలిసి ఆత్మలే - రక్షించుకొనుట ఎన్నడో! (2)

1. అన్నదమ్ములు ఇరువురు - ఒకనాడు తెచ్చిరి - అర్పణలేగా
పొలము పంటే అన్న తేగా - గొర్రెపిల్లలే - తెచ్చే తమ్ముడే (2)
హేబెలు అర్పణ దేవుడే - అంగీకరించెను ఎందుకో!
కయీను అర్పణ ఆయనే - త్రోసి వేసెను ఏలనో! (2)
కారణాన్నీ తెలుసుకో - హేబెలు బాటలో నడుచుకో (2)
॥ సిలువ ॥

2. అన్నదమ్ముల మధ్య ఉన్న - భేదమేమిటో - ఆలోచించు
కయీనులోన కరువు అయిన - ముఖ్యమైన - గుణము ఏదో! (2)
హేబెలులోన ఉన్నదే - కయీనులోన లేనిదే
వారి మధ్య బేధమే - తమ్మునిలో విశ్వాసమే (2)
అదే ఏమిటో తెలుసుకో - హేబెలు బాటలో నడచుకో (2)
॥ సిలువ ॥

3. హేబెలులో విశ్వాసమింతకు - ఎవరి మీద - ఉండెనో
తాను తెచ్చిన గొర్రెలన్నిటికున్న గుణములు - ఏమిటో (2)
తొలుచూలున అవి పుట్టినవే - లోపమేమీ లేనివే
నిర్దోషమైనవి అన్నియే - ఎవరినవి సూచించెనో (2)
అదే ఎవరో తెలుసుకో - హేబెలు బాటలో నడుచుకో (2)
॥ సిలువ ॥

4. లోకపాపము మోయుటకు - ఈ లోకమునకు - వచ్చినదెవరు?
బలిపీఠముపై ప్రజల కొరకు - రక్తమిచ్చిన - గొర్రె ఎవరు? (2)
జేష్ఠ పుత్రుడు ఆయనే - నిర్దోషిగున్నది ఆయనే
హేబెలు తెచ్చిన గొర్రెలే - క్రీస్తునే సూచించెనే (2)
వాస్తవాన్ని తెలుసుకో - హేబెలు బాటలో నడుచుకో (2)
॥ సిలువ ॥

5. బేధమేమి లేదు అసలు - పాపము చేయువారే - అందరు
హేబెలు కూడ వారందరిలో - ఉన్నవాడని - ఆలోచించు (2)
పాపి తానని గ్రహించి - నీతిమంతుడు అవుటకే
క్రీస్తు బలినే నమ్మెనే - బలిని అందుకే ఇచ్చెనే (2)
జరగబోయే క్రీస్తు బలినే - విశ్వసించెను హేబెలే (2)
॥ సిలువ ॥

6. హేబెలు నమ్మిన క్రీస్తునే - కయీను నమ్మక - పోయెనే
కానుక మాత్రము తెచ్చెను గాని - పాపము గూర్చిన - చింతే లేదే (2)
కానుక మాత్రము ఇచ్చినా - పాపము మాత్రము - పోదని
యేసు రక్తము మాత్రమే - ఎవరికైనా దిక్కని (2)
సిలువ యొద్దకు చేరుకో - కయీను మనసును మార్చుకో (2)
॥ సిలువ ॥

పాట - 21

# ఆత్మేగా దేహములో

పల్లవి : ఆత్మేగా - దేహములో ఉన్నది
మనమేగా - ఆత్మలుగా ఉన్నది (2)
ఆత్మలైన మనకంతా - ఆత్మయైన ఆ తండ్రి ఒక్కడే (2)
॥ ఆత్మేగా ॥

1. తన పోలికే, తన రూపమే - మనలోనే తానే చూడాలని - ఆశించెను
తన మాటకే విధేయులమై - తన పోలి మనమే ఉండాలని -
తపించెను (2)
మన కోసమే ఆ పరలోకం - ముందుగానే చేశాడు సిద్ధం (2)
॥ ఆత్మేగా ॥

2. తన ఆజ్ఞకే అవిధేయులై - ఏదెనులో నరులిద్దరును - పాపులైరి
తమ కోసమే బ్రతికేయుచూ - లోకములో నరులందరు - దోషులైరి (2)
మన పాపమే తన నుండే - ప్రతిక్షణం చేస్తోంది దూరం (2)
॥ ఆత్మేగా ॥

3. తండ్రి చిత్తమే జరిగించుటకే - నరునిగా తనయుడే - ఇలకు వచ్చెను
తన ప్రాణమే సిలువ మ్రానుపై - సమర్పించి మనకందరికి-
నాధుడాయెను (2)
పాప శాపం మన నుండే - తొలగించేదే క్రీస్తు రక్తం (2)
॥ ఆత్మేగా ॥

పాట - 22

# మరణం చూడక

పల్లవి : మరణం చూడక బ్రతుకగలవా? -మంటికి చేరక ఉండగలవా?
పరువే ఉన్నా, పదవే ఉన్నా, ఆస్తే ఉన్నా, అందరు ఉన్నా
పేదవు అయినా, ఒంటరివైన - తోడు లేకున్నా, గూడు లేకున్నా
॥ మరణం ॥

1. పుట్టి పెరుగుతూ నీవు - పెట్టుకున్న లక్ష్యాలు
పుస్తకాలలో పేరుకు - చోటుకోసమా?
సాహసాలు చేయుటకే - కాలమంత వెచ్చిస్తూ
మెప్పు కొరకు తిప్పలు ఎన్నో - పడుటే నీ బ్రతుకా? (2)
ఉన్న చిన్న జీవితంలో - ఉరుకు, పరుగేలే నీవా? (2)
అవార్డులే ఇంటి నిండా - నిండిపోతే సరిపోతుందా?
రివార్డులే జీవితమంతా - ఊపిరైతే బాగుంటుందా?
ఒక్కసారి ఆలోచించు - కన్ను మూస్తే మరి రాలేవు (2)
॥ మరణం ॥

2. పుట్టిన రోజు అందరును - శుభాకాంక్షలందించి
నూరేళ్ళు వర్ధిల్లాలని - కోరితే అయిపోతుందా?
నిండిపోతే ఆయుష్షు - పెరగదిక వయస్సు -
మించజాలని ఆయుష్షే ఇది - దేవుడు ఇచ్చినది (2)
ఉన్న చిన్న జీనితంలో - వాస్తవాన్ని/సత్యవాక్కు విన్నావా? (2)
దేవుడిచ్చిన జీవితంలో - దేవునికే పనికొచ్చావా?
దేవునిచ్చను తీర్చలేక - ఓడిపోయి వెళ్ళెదవా?
ఒక్కసారి ఆలోచించు - కన్నుమూస్తే మరి రాలేవు (2)
॥ మరణం ॥

3. పుట్టగానే ఏడ్చావు - పెరుగుతూనే నవ్వావు
సుఖము,దు:ఖము రెండిటిని - చూశావా లోకంలో నీవు?
దుఖమంటే ఇది కాదు - సుఖము ఇది కానే కాదు
దుఖమంటే నరకములోనే - సుఖము అంటే స్వర్గంలోనే (2)
ఉన్న చిన్న జీవితంలో - సత్యబాట నెరిగావా?/
మోక్ష మార్గమెరిగావా? (2)
పాపముంటే మోక్షం రాదు - కన్ను మూస్తే నరకం తప్పదు
యేసు క్రీస్తును నమ్ముకుంటే - స్వర్గలోకం చేరవచ్చు
ఒక్కసారి ఆలోచించు - కన్నుమూస్తే మరి రాలేవు (2)

॥ మరణం ॥

పాట - 23

# శాశ్వతమే కదా...

పల్లవి : శాశ్వతమే కదా నీ ప్రేమ - ఎంత కొలచిన తరగని ప్రేమ (2)
ఏమి వివరింతును? ఎలా వర్ణించను?
ఎంత ప్రయత్నించిన - మాటలే చాలవే! (2)
॥ శాశ్వతమే ॥

1. జగతికి ముందే నీ మదిలో - మేమందరము ఉంటిమిగా (2)
మా కొరకే కదా - నీవు పని చేశావు!
ఆరు దినములలోనే ఈ - సృష్టిని కట్టావు! (2)
॥ శాశ్వతమే ॥

2. నీ తలంపులన్నీ మా యెడల - ఇసుక కంటే ఎక్కువేగా (2)
పిండముగా మేమున్నప్పుడే - నీ కన్నులే మము చూచెలే (2)
॥ శాశ్వతమే ॥

3. నను కన్న తల్లే నను మరచినా - కన్న తండ్రే వదిలేసినా (2)
నను విడువని నాధుడవు - నను మరువని దేవుడవు (2)
॥ శాశ్వతమే ॥

4. భాగస్వామే బాధించినా - బంధువులే నను వేధించినా (2)
నీ మాటలతో ఆదరింతువు - నీ వాక్యముతో బలపరతువు (2)
॥ శాశ్వతమే ॥

5. పాప భారము మాపై ఉండగా - నీ కుమారుని పంపితివి (2)
తన బలి చేతనే మమ్ము ఆదుకొంటివి - నీ కృప చేతనే
మమ్ము రక్షించితివి (2)
॥ శాశ్వతమే ॥

పాట - 24

# దేవుడంటే ...

పల్లవి : దేవుడంటే తెలియని నీవు - దేవుడంటే ఎరుగని నీవు
దేవుని మాటకు వ్యతిరేకంగా - నిలబడుచున్నావా?
దేవుని శక్తిని తెలుసుకోక, ముక్తికి మార్గము ఎరుగలేక
విద్వేషాలతో నిండిపోయి - త్వరపడుచున్నావా? (2)

అ.పల్లవి : మునికోలలకు అడ్డు తగులుట - నీకు సాధ్యమా?
దేవుని గ్రంథం తగులబెట్టే - నీది జ్ఞానమా? (2)

1. గ్రంథపు చుట్టే ఒకటి తీసుకొని - తన మాటలన్నీ అందులో వ్రాయమని
ప్రవక్త అయినా యిర్మీయాకే - సృష్టికర్తయే తెలియజేయగా (2)
బారూకుతో వ్రాయించి - ప్రజల మధ్యనే వినిపించి
మారుమనస్సుకై పిలుపునే - ఆ ప్రవక్త ఇవ్వగా (2)
రాజైన యెహోయాకీము - చాకుతో గ్రంథము ముక్కలు చేసి
అగ్నిలో వేసి దానిని - కాల్చివేసెగా!! ॥ మునికోలలకు ॥

2. గ్రంథపు చుట్టనే యూదుల రాజే - కాల్చివేసిన తరువాతే
ప్రవక్త అయినా యిర్మీయాతో - సృష్టికర్తయే మాటలాడెగా (2)
యెహోయాకీమును గూర్చి - దేవుడు తానే తీర్పును వ్రాసి
రాజుగ తాను ఉండగానే - శిక్షించెగా (2)
దేవునితోనే ఆటలాడి - దేవుని మాటలే దిక్కరించి
మనిషిగా నీవు ఆయనతోనే - చెలగాటమా? ॥ మునికోలలకు ॥

3. మొదటి గ్రంథమే కాలిపోగానే - దేవుడు తానే ప్రవేశించెగా

మరొక గ్రంథమే తిరిగి వ్రాయమని - యిర్మీయాతో దేవుడు చెప్పెగా (2)

కాల్చబడిన గ్రంథములోని - దేవుని మాటలు అన్నీ కూడా

వాటితో పాటు మరెన్నో మరల - వ్రాయబడెగా (2)

దేవుని మాటలు ఆపాలని - చరిత్రలోనే ఎందరో

విఫలమైన ప్రతి సంగతి - నీకు పాఠమే

॥ మునికోలలకు ॥

పాట - 25

# కష్టాలెన్నో ఉన్నా...

పల్లవి:

కష్టాలెన్నో వున్నా, కన్నీరే నీకు వున్నా
కరువే నీ బరువైనా - విడువకు యేసునీ
హేళనలెన్నో వున్నా, అవమానములే ఎదురైనా
అపనిందలు నీపై మోపినా - విడువకు యేసునీ (2)
కలువరిలో ప్రభుత్యాగం - జరిగిందీ నీ కోసం
ఓర్వలేవా కొన్నాళ్ళే - కన్నీళ్ళూ తన కోసం ?

॥కష్టాలెన్నో॥

1. కలిగియున్నదేదియు - క్రీస్తుయేసు లేకుండా - కలుగలేదే తాను ఎంత ఉన్నతుడు
అన్నిటికంటె తానే - ముందుగా ఉన్నవాడై - ఉన్నవాటన్నిటికీ ఆధారభూతుడు (2)
ధనవంతుడై యుండి - మనకోసమే తానే - అన్నిటినీ విడిచి - ప్రేమించి వచ్చెనుగా (2)

॥కష్టాలెన్నో॥

2. త్రోవతప్పి అందరం - దోషులై వుండగా - దోషశిక్షను తానే అనుభవించెను
పాపమే లేకున్నా, కపటమేమిలేకున్నా - శాపమై మనకొరకే - రక్తము కార్చెను (2)
ప్రాణమే దారపోసి - విజయుడై లేచెను
పరమునే మనకిచ్చుటకు - తిరిగి ఏతెంచును (2)

॥కష్టాలెన్నో॥

3. ఆజ్ఞలన్ని పాటించి - ఆస్తినేమో వదలలేని - అయోగ్యుడిగా
ఎంచబడిన  ధనవంతుని చూడు
అన్నిటిని వదిలివేసి - క్రీస్తుతో నడచుటకు
అపొస్తలులు ముందుకొచ్చిన తీరును చూడు (2)
లోకాన్ని ఆశిస్తే - పరలోకమే దూరము
లోకాన్ని జయించితే - స్వర్గమే తథ్యము (2)

॥కష్టాలెన్నో॥

## పాట - 26

# ఆధారమేమున్నది ...?

పల్లవి:

ఆధారమేమున్నది? నీతికి ఆధారమేమున్నది?..... ఆహా
నీతిమంతులకే నిత్యజీవం - మిగిలిన వారికే నిత్యశిక్ష (2)
అయితే.....

॥ఆధారమేమున్నది॥

1. నీతి కథలెన్నో - లోకాన ఉన్నవిగా
అవి మాత్రం పాటిస్తే - నీతిమంతులవ్వగలమా ?
ఎన్నెన్నో దానాలు - లోకాన ఉన్నవిగా
అవి మాత్రం చేసేస్తే - పుణ్యాన్ని పొందగలమా ?
ఆచారాలు పాటించువారే - శాస్త్రులు పరిసయ్యులే
శాస్త్రులు పరిసయ్యుల నీతి - సరిపోదు స్వర్గానికీ
మరి మనకు...

॥ఆధారమేమున్నది॥

2. నీతిమంతుడని - చేసిన వాటిని చూపిస్తూ
పరిసయ్యుడు ప్రార్థిస్తే - నీతిమంతుడవ్వలేదే
మన నీతిక్రియలన్ని - ఆ దేవుని యెదుట
మురికివిగా వుంటే - నీతిమంతులవ్వగలమా ?
సొంతశక్తితో నీతిమంతునిగా - కాలేనని తలచెను సుంకరే
పాపిని నేను కనికరించమని - ప్రార్ధించెను దేవునికే
ఆలోచించు...

మున్నది॥

3. ధర్మశాస్త్రక్రియల వలన - నీతిమంతులవ్వలేరు
విశ్వసించిన అబ్రాహాము - నీతిమంతుడవ్వలేదా ?
శాస్త్రానికి వేరుగా - నీతి బయలుపరచబడెను
అది క్రీస్తేసు రక్తమందలి - విశ్వాసము మాత్రమే
సిలువలోన నేరస్థుడు - ఆశ్రయించే క్రీస్తేసును
విశ్వసించి క్రీస్తును ధరిస్తే - నీతిమంతుడిగా నిలవచ్చు
అందుకే

॥ఆధారమేమున్నది॥

## ముగింపు పల్లవి:

ఆధారం యేసురక్తమే - నీతికి ఆధారం యేసురక్తమే... మన
ఆధారం యేసురక్తమే - నీతికి ఆధారం యేసురక్తమే
నీతిమంతులకే నిత్యజీవం - మిగిలిన వారికే నిత్యశిక్ష (2)
విశ్వసించు !

॥ఆధారమేమున్నది॥

పాట - 27

# కదిలే ఆకారమా...

పల్లవి:

కదిలే ఆకారమా (ఈ దేహమే) - నిలిచే నిర్మాణమా ! (2)

అపాయమే ఎదురైతే - కూలిపోయే బలహీనమా !

ఆయుష్షే పూర్తయితే - ఆగిపోయే ఓ యంత్రమా !

ఆత్మగా నీవుండే - తాత్కాలిక నివాసమా ! - కొద్దికాలపు అస్థిరమా ! (2)

॥ కదిలే ।

1. కళ్ళముందే కనిపించినా - నవ్వుతూనే పలకరించినా (2)

వెళ్ళిమళ్ళీ వస్తానని చెప్పి - కుప్పకూలి కళ్ళముందే కనబడితే (2)

ఆగిపోయే యంత్రమా ! నిలిచిపోయే చిత్రమా !

చెప్పలేని, ఆపలేని ఎంత వింత - ఒక్కసారి ఆలోచించు

ఓ ప్రియ మిత్రమా !

॥ కదిలే ॥

2. కళ్ళముందే మనతో వున్న వారే - వెళ్ళిపోతూ మాయమవ్వుతుంటే (2)

నేను/నువ్వు కూడ ఒకరోజు అందరినీ

వదిలి వెళ్ళి తీరాలి నిజమేగా (2)

మంటిలోకి చేర్చినా - అగ్నితోనే కాల్చినా

ఊరకుండి బూడిదయ్యే - మట్టిముద్ద శరీరమే

ఆలోచించు ఓ ప్రియ మిత్రమా !

॥ కదిలే ॥

3. కళ్ళముందే ఆత్మ కానకున్నా - జీవింపజేసే శక్తి ఆత్మయేగా (2)
ఆత్మ లోపలున్నంత కాలమే - దేహమని అందరు అంటారుగా (2)
ఆత్మ వెళ్ళినంతనే, పేరుమార్చి అందరూ - శవమనెంచి ఇంటినుండి
పంపుతూంటే - ఒక్కసారి ఆలోచించు ఓ ప్రియ మిత్రమా !

॥ కదిలే ॥

4. కళ్ళముందే ఇన్ని జరుగుతుంటే - చింతలేదా నీ ఆత్మ గూర్చి ? (2)
ఆత్మవైన నీవు నీ దేహాన్నే - వదిలి వెళ్ళే రోజు ఒకటి ముందుంది (2)
క్రీస్తుయేసు బాటలో - నిలిచిపోతే ఎప్పుడూ
చేరవచ్చు స్వర్గమే - తప్పకుండ ఒక్కసారి ఆలోచించు
ఓ ప్రియమిత్రమా ! (2)

॥ కదిలే ॥

పాట - 28

# రాత్రివేళ వచ్చాడు...

పల్లవి:

రాత్రివేళ వచ్చాడు నికొదేము
ప్రశ్నలెన్నో అడిగాడు చూద్దాము (2)
పరిసయ్యుడైనా - అధికారియైనా
యేసుక్రీస్తు ముందు - విద్యార్థియేగా (2)

॥ రాత్రివేళ ॥

1. దివి నుండి దిగివచ్చిన బోధకుడే - క్రీస్తేసు ప్రభువని అన్నాడుగా
వాక్యమంటే ఆసక్తి తనకుందని
నికొదేము మనసునే ప్రభు చూసెగా (2)
ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని - దేవుని రాజ్యాన్ని చూడలేడని (2)
విన్న నికొదేమే - ఆశ్చర్యపోయే !!

॥ రాత్రివేళ ॥

2. తల్లి గర్భమందు తిరిగి ప్రవేశించి
క్రొత్త జన్మనెత్తుట సాధ్యమగునా ?
యూదులకైనా ఇది తప్పదామరి
అని ఆలోచన చేసెకదా  నికొదేము (2)
నీటిమూలముగాను, ఆత్మమూలముగాను
జన్మనెత్తి తీరాలని ప్రభు చెప్పగా (2)
విన్న నికొదేముకిది - అర్థము కాలేదే !!

॥ రాత్రివేళ ॥

3. శరీరమూలమైనది పాపమేనని - ఆత్మమూలమైనది పరిశుద్ధతని
దాని క్రియనుబట్టి గాలిగూర్చి తెలిసినట్టుగా
వాని క్రియను బట్టి మనిషి మార్పు గమనించాలి (2)
బాప్తిస్మమందు క్రొత్త జన్మవుందని
బోధించే నికొదేముకర్థము కాలేదని (2)
ఆశ్చర్యకరునికే - ఆశ్చర్యమాయె !!

॥ రాత్రివేళ ॥

4. ప్రభుయేసు మాటలతో వెలిగింపబడిన -
నికొదేము తన తప్పు దిద్దుకోలేదా?
క్రీస్తుమాట సరిగ వినక తీర్పుతీర్చరాదని -
మిగిలిన పరిసయ్యులతో వాదించలేదా ? (2)
ప్రభుయేసుని దేహాన్ని పాతిపెట్టు సమయంలో
అగరు తీసుకొనివచ్చిన నికోదేము చూడు (2)
మారిన నికొదేము మనకు - మాదిరే నేడు !!

॥ రాత్రివేళ ॥

5. యెహోవా దూతలని వర్ణింపబడిరి -
ఆ దేవుని వాక్యాన్ని బోధించువారు
సత్యవాక్యాన్ని సరిగా విభజించి -
దేవుని చిత్తాన్ని సరిగా బోధించాలి (2)
బోధించేవారి యొద్ద బోధ లేకపోతే
మరి కఠినమైన తీర్పు కొరకు ఎదురుచూడాలి (2)
ఈ మాటలతో బోధకులు - మేలుకోవాలి !!

॥ రాత్రివేళ ॥

పాట - 29

# శోధకుడే అపవాది...

పల్లవి:

శోధకుడే - అపవాది

పరిశోధకుడే - నీ దేవుడు (2)

శోధించువాడు - పాడుచేయును

పరిశోధించువాడు - సరిచేయును (2)

॥శోధకుడే॥

1. బడిలోన చదువులలో - నిరంతరము నీకు పరీక్షలే కదా !

ఉపాది కొరకు ప్రయత్నాలు - అన్ని కూడ ఎప్పుడు పరీక్షలే కదా ! (2)

సామర్థ్యము నిరూపించి - ఎదుగుట నీ వెరుగుదువు (2)

దేవుడు పరిశోధిస్తే - తప్పని నీవనెదవు

పండుతోనే పరీక్షని - ఏదెనులో చూడవు

॥శోధకుడే॥

2. పరీక్షలు వుంటే భయముతోనే - నిరంతరము నీవు సిద్ధపడెదవు

దేవుని నుండి పరీక్షలు వుంటే

భయమునొంది పాపమే - చేయకుందువు (2)

ఆజ్ఞను పాటించనిచో - పాపమదే చూడుము (2)

ఆదాము పరీక్షలో - విఫలుడై నిలిచెను

అబ్రాహాము పరీక్షకే - నిలిచి, గెలిచి చూపెను

॥శోధకుడే॥

3. శిష్యులను సాతాను - కోరెనని సీమోనుకు ప్రభువు చెప్పెను
దూతల సభలో, దేవుని యెదుట
యోబును కోరినది విరోధి సాతాను (2)
(నీతో) పాపము చేయించుటయే - శోధకుడుద్దేశము (2)
శోధనను సహించితే - ధన్యుడవే నీవు
నిలవలేక పారిపోతే - పిరికివాడవే నీవు

॥శోధకుడే॥

4. దేవుడు ఇచ్చే సర్వాంగకవచమే - ధరియించి నీవు శక్తినొందుము
శరీరులతో పోరాటమే - కాదు ఇది అపవాదే నీకు శత్రువు (2)
సత్యమనే దట్టితో - నీతియనే మైమరువుతో... ఆ.. ఆ..
సిద్ధమనసు అను జోడుతో - విశ్వాసము అను డాలుతో
రక్షణనే శిరస్త్రాణం - వాక్యమనే ఖడ్గముతో
ప్రార్థనతో శోధనను - జయిస్తేనే వీరుడవు

॥శోధకుడే॥

పాట - 30

# ఆ కలువరిగిరిమీద...

పల్లవి:

ఆ కలువరిగిరిమీద - నీవు పలికిన ప్రతి మాట
నా బ్రతుకంతటిలోన - ప్రకటించెద ప్రతి చోట (2)
చంపబడుచూ వుండగా - కన్నుమూసే ముందుగా (2)
నీవు పలికిన విలువైన - మాటలన్ని ఏడేగా

॥ ఆ కలువరి ॥

1. తండ్రీ ! - వీరు ఏమి చేయుచున్నారో
వీరెరుగరు గనుక - వీరిని క్షమించమన్నావుగా ! (2)
చంపుచున్న వారినే - క్షమియించే హృదయమే (2)
మాకు కూడా వుండాలని - నీవు నేర్పిన పాఠమే !

॥ ఆ కలువరి ॥

2. నేడు నాతో కూడా - నీవు పరదైసులో
వుందువని - మారిన దొంగకు సెలవిచ్చావుగా ! (2)
కన్నుమూసే ముందుగా - తప్పు తెలిసి మారితే (2)
క్షమియించే మనసున్న - మహారాజువు నీవేగా !

॥ ఆ కలువరి ॥

3. అమ్మా! - ఇదిగో నీ కుమారుడనీ
ఇదిగో నీ తల్లియని - అన్నావు యోహానుతో ! (2)
నిందలెన్నో వచ్చినా - నిన్ను విడువని అమ్మకే (2)
అభయమిచ్చి దారి చూపిన - మంచి బిడ్డవు నీవేగా !

॥ ఆ కలువరి ॥

4. ఏలీ ఏలీ - లామా సబక్తానీ అని
యెడబాటు తండ్రితో - భరించలేకుంటివా? (2)
ఇంటివారే విడిచినా - శిష్య బృందమే వదిలినా (2)
దేవునితో సహవాసానికి - ప్రాముఖ్యత నేర్పావా ?

॥ ఆ కలువరి ॥

5. దప్పిగొనుచున్నావని - ప్రాణముపోయే ముందుగా
నీటిని అడిగితే - చేదును ఇచ్చిన మనసులేని వారే ! (2)
ఆత్మల రక్షణ దాహమే - మరియొకటి నీకుందిగా ! (2)
తీర్చకుంటే మేము కూడా - మనసులేని వారమే !

॥ ఆ కలువరి ॥

6. సమాప్తమైనదని - మా రక్షణ కార్యాన్నీ
మాకు బదులుగా - శిక్షను పొంది సంపూర్తి చేశావా ! (2)
కార్యారంభము కన్నా - కార్యాంతమే మేలనీ (2)
వచ్చిన పనినీ ముగించి - మాకు స్ఫూర్తిగా నిలిచావే !

॥ ఆ కలువరి ॥

7. తండ్రీ ! - నా ఆత్మను నీకు
అప్పగించుకొనుచున్నాను అని - ప్రాణము విడిచావే ! (2)
దేవుని చిత్తము చొప్పునే - అనుభవించి బాధనే (2)
సత్ప్రవర్తనతో మేము - అప్పగించాలి ఆత్మలే !

॥ ఆ కలువరి ॥

పాట - 31

# ఈ చిన్నిజీవితాన...

పల్లవి:

ఈ చిన్ని జీవితాన - ఈ చిన్ని యాత్రలోన
ఎందుకు నీకీ ఆరాటం? - దేనికి నీకీ పోరాటం? (2)
పేరును కోరి, ప్రజలందరిలో - చోటును కోరే తీరే నీదా ? (2)

॥ఈ చిన్ని॥

1. నింగినంటు గోపురాన్ని కట్టాలని
దానితోనె గొప్ప పేరు పొందాలని
ఆదిలోనె నరులు ఇలా తలచలేదా ?
పేరు పిచ్చి నరులలోనె కానలేదా ? (2)
దేవుడు చూసి, తీరును మార్చే
యత్నములోనే భాష మార్చలేదా ? (2)

॥ఈ చిన్ని॥

2. ప్రజల దృష్టిలో పడుటకు పనులు చేసే
శాస్త్రులు, పరిసయ్యుల తీరు చూడు
వారిగూర్చి ప్రభువు బోధ చూడు నేడు
వారివలె వుండువాడు శిష్యుడు కాడు (2)
కొనియాడబడి పేరును పొందే - యత్నము చేస్తే
శ్రమయే తప్పదులే

॥ఈ చిన్ని॥

3. ప్రసంగించె ఒకరోజు హేరోదు - పొగిడిరి తన చుట్టు నిలిచి
జనులు అందరు
దేవునితో పోల్చిరి ప్రజలు రాజును
మొత్తబడి పురుగులు పడి విడిచె ప్రాణము (2)
మహిమా, ఘనత ... మన పని ద్వారా - దేవునికొస్తే
క్రమమే అదియే (2)

॥ఈ చిన్ని॥

పాట - 32

# ఆకాశమందు...

పల్లవి:

ఆకాశమందు ఆసీనుడైనవాడు - లోకాలనేలె రారాజు ఆ దేవుడు (2)
సర్వాధికారి- సర్వాంతర్యామి - సర్వజ్ఞాని - యెహోవా దేవుడే
సాటిలేని - సంపూర్ణుడైన - శక్తిమంతుడు - ఆ దేవుడే

॥ ఆకాశమందు ॥

1. వెలుగు కమ్మని పలుకగా - వెలుగు కలిగె ఆశ్చర్యమే
చీకటినుండి వెలుగునే - వేరుపరచే తొలిదినమే (2)
విశాలమే కలుగజేసి - జలములనే వేరుపరచి (2)
ఆకాశమునే - రెండవదినమే - కలుగజేసినదా - దేవుడే

॥ ఆకాశమందు ॥

2. నీళ్ళలో నుండి నేలనే - కలుగజేసిన మహా దేవుడే
నేలలో నుండి ఆహారమే - కలుగజేసెను మూడో దినమే (2)
పగటిని ఏలు సూర్యుని - రాత్రిని ఏలు చంద్రుని (2)
తారలనన్ని - నాల్గవ దినమున - కలుగజేసినదా - దేవుడే

॥ ఆకాశమందు ॥

3. నీళ్ళలోన చేపలనే - గాలిలో ఎగిరే పక్షులనే
అయిదవ దినమున దేవుడే - కలుగజేసెను అద్భుతమే (2)
పశువులు అడవి జంతువులు - పురుగులు ప్రాకు జీవులను (2)
మరియు నరులను ఆరవ దినమున - కలుగజేసినదా - దేవుడే....

॥ ఆకాశమందు ॥

4. నివాసయోగ్యపు భూమినే - సిద్ధము జేసెను దేవుడే
ప్రేమతో నరులకు భూమినే - బహుమానముగా ఇచ్చెనే (2)
మాయతో సాతాను మననోడించి - దేవుని నుండే దూరముచేయగా (2)
క్రీస్తుద్వారా సమీపముగా - చేయు తండ్రి - ఆ దేవుడే

॥ ఆకాశమందు ॥

పాట - 33

# ఆనందమా...

పల్లవి:

ఆనందమానందమానందమే - ప్రభుయేసూ నీ సేవలో !
వేయి నోళ్ల స్తుతియించినా - తీరని ఆనందమే ! (2)

1. ధనమెంతో నాకున్నా - జనబలమెంతో వెనకున్నా (2)
పదవులు, హోదాలు ఎన్నున్ననూ - దొరకని ఆనందమే (2)
॥ ఆనందమా ॥

2. విజ్ఞానమెంతున్నా - విద్యార్హతలెన్నున్నా (2)
వినేవారు నా మాటలెందరున్ననూ - దొరకని ఆనందమే (2)
॥ ఆనందమా ॥

3. స్నేహితులెందరున్నా - సుఖభోగాలు ఎంతున్నా (2)
విందులు, వినోదాలు ఎన్నున్ననూ - దొరకని ఆనందమే (2)
॥ ఆనందమా ॥

4. ఆస్తుల సంపాదనే - మాకు లక్ష్యంగా ఉండరాదని (2)
ఆత్మల రక్షణే మా పనియని - తెలిసింది ఆనందమే (2)
॥ ఆనందమా ॥

పాట - 34

# అర్హతలేని...

పల్లవి:

అర్హతలేని మాపైన చూపే - అంచులు లేని నీ ప్రేమ ఎంతో !
వర్ణించలేని అసమర్ధులమేగా - అద్భుతమైన పరలోక తండ్రి (2)

1. తల్లి గర్భమందు నను రూపొందించి - నీ చేతితోనే నిర్మించినావు
కలుగజేసిన విధము చూడగా - భయముతోను ఆశ్చర్యమే నీలో (2)
అబ్బుర పరచే నీ చేతిపనియే (2)
ఎవ్వరు చేయలేని ---- ఈ మంటి దేహమే (2)

॥ అర్హత ॥

2. నీ చేతిపనులే ఆకాశతారలే - నీ ముందు నేను ఏ పాటివాడను ?
నీ చేతి పనులపై అధికారమిచ్చి-నన్నెంతో ఘనముగాహెచ్చించినావు(2)
ఊహకందని - నీ ప్రేమతోనే (2)
ఇచ్చితివా నాకు... ఇంత గొప్ప స్థానమే (2)

॥అర్హత ॥

3. పాపము చేసి దోషిగా మారి - ప్రేమకు బదులుగా ద్రోహము చేసితి
శాపము నుండి విడిపించుటకే - నీ కుమారునినే బలిచేసితివే (2)
ఊపిరి పోసిన - నా మంచి నాన్నా (2)
కాపరినే నాకు... తోడుగా ఇచ్చావే (2)

॥అర్హత ॥

పాట - 35

# సంబంధాలే...

**పల్లవి:**

సంబంధాలే పంచుకుంటూ - వచ్చావు
అనుబంధాలే తెంచుకుంటూ - వెళ్ళావు... (2)

**అనుపల్లవి:**

ఎవ్వరు నీవు? ఎక్కడి వాడవు?
ఎక్కడి నుండి, ఇక్కడికొచ్చి అందరినొదిలావు...(2)

॥ సంబంధాలే ॥

1. నువ్వు దాల్చిన దేహం మన్నేగా - విడిచినదిప్పుడు బొమ్మేగా
నువ్వులేనిదే ఎవ్వరికిప్పుడు - వద్దుగా
కదిలినది ఆకారమేగా - కదిలించినది ఆత్మేగా
ఇంతకు ఆత్మ ఎవరో కాదు - నువ్వేగా...(2)
అద్దె ఇంటిని విడిచినట్టు - ఇంటిని ఖాళీ చేసినట్టు
ఉన్న ఊరినే విడిచిపెట్టి - చిరునామానే మార్చావు !

॥ ఎవ్వరు నీవు ॥

2. పరిశుద్ధ దేవుడు పంపెను నిన్ను - పరిశుద్ధుడిగా చూడగోరెను
వాక్యము నీకు అందుకే - ఇచ్చెనుగా
అపవాది బారిన పడినవారిని - రక్షించుటకే నిన్ను పంపెను
ఆయుష్షు నీకు అందుకే - ఇచ్చెనుగా...(2)
అవకాశాన్ని వదులుకోక - కల్మషాన్నంటించుకోక
పనియంతటిని పూర్తిచేసి - విజయుడిగానే నిలిచావా !

॥ ఎవ్వరు నీవు ॥

3. నీ రాక కారణం తెలియక నీవు - సొంత దేశమే ఎరుగక నీవు

ఉన్నగూటినే సొంత గూడు - అనుకొంటివా ?

లోకమాయనే ప్రేమించావా ? - దుష్టుడి దెబ్బకు బలియయ్యావా ?

నరకశిక్షకే - పాత్రుడవు నీవయ్యావా ?

వేదనలోనికి ధనవంతునిలా - యాతన పడుటకు జారావా ?

లాజరు పొందిన నెమ్మదినే - పొందలేక నీవు ఓడావా ???

ప్రశ్న:

ఎవ్వరు నీవు ? ఎక్కడి వాడవు ?

ఎక్కడినుండి ఇక్కడికొచ్చి అందరినొదిలావు ? (2)

సంబంధాలే పంచుకుంటూ - వచ్చావు

అనుబంధాలే తెంచుకుంటూ - వెళ్ళావు... (2)

ముగింపు అనుపల్లవి:

ప్రశ్న:

ఎవ్వరు నీవు ? ఎక్కడి వాడవు ?

ఎక్కడినుండి ఇక్కడికొచ్చి అందరినొదిలావు ? (1)

జవాబు:

ఆత్మవు నీవు - పరలోకపు వాడవు

అక్కడ నుండి ఇక్కడికొచ్చి - అందరినొదిలావు (3)

పాట - 36

# ఎన్నడు వాడబారని ...

పల్లవి:

ఎన్నడు వాడబారని - దేవుని దివ్య వాక్యమే
మనుష్యుల జీవితాలలో - ఎడబాటుకు గురియాయెనే ! (2)

1. వస్తువే ఏదైనా ఖరీదే ఎంతైనా - వాడితే ఈ లోకాన,
పాతదైపోక వుండునా ? (2)
నూతన ఏడాదే మనకెంతో ఆనందం - నూతన వస్త్రాలే
కన్నులకెంతందం !
పన్నెండు మాసాలకే - అవి పాతవై పోవునే
మరుసటి ఏడాదికే - వాటి ముచ్చటే తీరునే !

॥ఎన్నడు ॥

2. దేవుడే పూర్వకాలాన - ఇశ్రాయేలుకు మార్గాన
ప్రేమతో వాక్యము ఇచ్చినా - జాగ్రత్తలు ముందే చెప్పినా (2)
సామాన్యుల నుండి - రాజులు, ఏలికలు
జ్ఞానులు, మేధావులు - వినేవారు, బోధించువారు
చరిత్రలో ఎందరో - వాక్యము పాటించక
దేవుని మహోగ్రతే - చవిచూసి నశించిరి

॥ఎన్నడు ॥

3. వాక్యము శరీరధారియై - కృపాసత్యసంపూర్ణుడిగా
తనను తాను తగ్గించుకొని - నరుల మధ్య నివసించెను (2)
ఇల్లు కట్టువారే - నిషేదించిన రాయే
మూలకు తలరాయే - ఆయెను గమనించు

వాక్యమైన క్రీస్తే - స్వర్గానికే మార్గము
మారి నీవు వస్తే - నీకే క్షేమము

॥ ఎన్నడు ॥

<u>ముగింపు పల్లవి:</u>

ఎన్నడు వాడబారని - దేవుని దివ్య వాక్యమునే
మిగిలిన శేషబ్రతుకులో - ఎడబాయనే ఎడబాయకు (2)

పాట - 37

# చేసిన మేలే...

పల్లవి:

చేసిన మేలే కీడయ్యిందా ? - చేసిన మంచే చేటయ్యిందా ? (2)
ఎందుకిలా జరిగినదీయని - బాధే నీదా, ఓదార్పు లేదా ?
ఓదార్పే నీకు లేదా ? ॥ చేసిన మేలే ॥

1. ఐగుప్తులో యవ్వన యోసేపు - మేలు చేసెనే అధిపతి ఇంటివారికి (2)
మంచే చేసిన యోసేపుకూ - చెరసాలే గృహమాయెనే (2)
॥ చేసిన మేలే ॥

2. అరణ్యములో నడిపిన మోషే - మేలు చేసెనే నడిచే ప్రజలందరికి (2)
మంచే చేసిన మోషేకునూ - తిరుగుబాటే ఎదురాయెనే (2)
॥ చేసిన మేలే ॥

3. చిన్నవాడే సుందర దావీదు - మేలు చేసెనే ఎంతో సౌలు రాజుకు (2)
మంచే చేసిన దావీదుకు - ప్రాణహానే ఎదురాయెనే (2)
॥చేసిన మేలే ॥

4. చరిత్రలోన మిగిలిన సేవకులందరు - మేలు చేసిరే తమ తమ తరమువారికి (2)
మంచే చేసిన వారందరికి - అవమానాలే ఎదురాయెనే (2)
॥ చేసిన మేలే ॥

5. పాప విముక్తి చేయుటకొచ్చిన ప్రభువే - మేలు చేసెనే ప్రపంచ ప్రజలందరికి (2)
మంచే చేసిన ప్రభుయేసుకు - దూషణ మాటలే ఎదురాయెనే - (2)
॥ చేసిన మేలే ॥

<u>ప్రత్యేక పల్లవి:</u>

చేసిన మేలే సిలవయ్యిందా ? - చేసిన మంచే బలియయ్యిందా ? (2)

6. చరిత్ర నేర్పే పాఠము ముందుండగ - సిద్ధమనస్సుతో ఎప్పుడూ మేలే చేయుము - (2)
   అవమానాలే నీకెదురైననూ - బహుమానాలే దేవుడే ఇచ్చును (2)

॥ చేసిన మేలే ॥

<u>ముగింపు పల్లవి:</u>

చేసిన మేలే కీడయ్యిందా ? - చేసిన మంచే చేటయ్యిందా ? (2)
ఎందుకిలా జరిగినదీయని - బాధే విడిచి, ఓదార్పు నొందు...
ఓదార్పే, (నీకు) ఉంది ముందు !!

పాట - 38

# ఆహారమెంతున్నా...

పల్లవి:

ఆహారమెంతున్నా , వెలగల వస్త్రాలున్నా, భవనాలు ఎన్నున్నా
మనిషికి ఇవి చాలునా ? (2)

॥ ఆహారమెంతున్నా ॥

1. కన్నతల్లియే - కన్నబిడ్డను అరచితే
అలిగి రాడే - మూలన కూర్చుండునే (2)
అరచిన తల్లియే - సమాధాన పడితే
అలిగిన బిడ్డయే - అమ్మనే చేరునే
నెమ్మదే లేకుంటే - తల్లినే ఎదిరించే
శాంతియే దొరికితే - తల్లినే ప్రేమించే

॥ ఆహారమెంతున్నా ॥

2. తల్లి దండ్రులే - కలహపడుతూ వుండగా
చూడలేని వారే - ఇంటిలో పిల్లలే (2)
తల్లిదండ్రులు ఇరువురే - సమాధానపడితే
ఆనందించే మనసులే - మన ముందే వున్నవే
నెమ్మదే లేకుంటే - ఇల్లంతా చీకటే
శాంతియే మనకుంటే - ఇల్లంతా వెలుగాయే

॥ ఆహారమెంతున్నా ॥

3. సమాజములోన - ప్రజలమధ్యలో
సమాధానమే - లేకుంటే కలహాలే (2)
మన ముందే యుద్ధాలే - ఎన్నో జరిగాయే

మూలకారణమే - అశాంతి వుండుటేగా
నెమ్మదే లేకుంటే - రక్తాలే ప్రవహించే
శాంతి కోరివచ్చే - ఐక్యరాజ్య సమితే

॥ ఆహారమెంతున్నా ॥

4. ఇద్దరి మధ్యలో - రెండు దేశాల మధ్యలో
శాంతియే లేనిచో - ఇంత రక్తపాతముంటే (2)
ఆ దేవునితోనే - సమాధానం లేనిచో
ఆ దోషశిక్షయే - ఎంత వేదనయో
పాపమే శాపమై - దేవుడే పగవాడై
శిక్షకే పాత్రులై - దేవునికే దూరమైతే...

॥ ఆహారమెంతున్నా ॥

5. పాప శిక్షనే - తప్పించుటకేగా
పరలోకము నుండి - ప్రభుయేసు ఏతెంచెనే (2)
సిలువ రక్తముతో - తానే సంధి చేసి
పరమ తండ్రితో - సమాధానపరచే
నెమ్మదే మనకిచ్చి - శిక్షనే భరియించి
సమాధానకారకుడైన - ఈ రాజే లేకుంటే...

॥ ఆహారమెంతున్నా ॥

పాట - 39

# సుఖానికే...

పల్లవి:సుఖానికే అలవాటైనవాడే - ధనవంతుడే
దారిద్ర్యంలో అల్లాడిపోయిన వాడే - లాజరే (2)
విలాసమే తన బ్రతుకై, సుఖమే తన జీవితమై -
ధనాన్నే నమ్మినవాడే ధనవంతుడే
విషాదమే తన బ్రతుకై, రోగమే జీవితమై - దైవాన్నే నమ్మినవాడే లాజరే
॥ సుఖానికే ॥

1. లాజరే చనిపోగా - దూతలే దిగిరాగా - కొనిపోబడేగా లాజరు
అబ్రాహాము రొమ్మున - ఆనుకొనె పేదవాడు - ఎంతగొప్ప ధన్యతే ఇది!
ధనికుడే చనిపోగా - ఎవరును దిగిరాక -పాతాళముకే జారిపోగా
తీవ్రమైన యాతనతో - కేకలేసె ధనవంతుడు - తీరని బాధయే ఇది !
॥ సుఖానికే ॥

2. తండ్రి తన ఇష్టాన్నే - తన దాసుల ద్వారా - ముందుగా బోధించినా - నరులకే
మారక తమ ఇష్టాన్నే - నెరవేర్చే ఎవ్వరికైనా - తప్పదు ఈ శిక్షే మరి !
బాధలే నీవైనా - కాలమే చిన్నదిగా - ఓపికే నీదైతే లాజరులా
దూతలే దిగివచ్చి - భక్తులున్న చోటికే - కొనిపోయెదరు నిన్నే !
॥ సుఖానికే ॥

3. యోబులా ఎందరో - భక్తులు అందరూ - కష్టాలు అనుభవించినా - లోకములో
దేవునినే వదలక - విశ్వాసముగలవారై - సహనమే చూపించిరి
సిలువనే సహియించి - బాధలే భరియించి - మాదిరై ఉన్నాడుగా ప్రభుయేసు
ఉన్నది తన బాటయే - ఈ రోజు మన ముందు - నడిచితే పరలోకమే
॥ సుఖానికే ॥

పాట - 40

# సన్నుతించు...

పల్లవి:

సన్నుతించు, సన్నుతించు దేవదేవుని - నా ప్రాణమా !
సన్నుతించు, సన్నుతించు అంతరంగమా - నాలోని సమస్తమా !(2)
తాను చేసిన మేలులలో - దేనిని మరువకుమా !
తన ఉపకారములను - ఎన్నడు మరువకుమా ! (2)

॥ సన్నుతించు ॥

1. తానే నిన్ను చూసి - తానే నిన్ను చేసి
తానే సమయమిచ్చి - తానే అవకాశమిచ్చి (2)
తన కొరకే బ్రతుకుటకే - భాగ్యమును నీకిచ్చెనుగా
తన కొరకే బ్రతుకుటకే - ధన్యతయే నీకిచ్చెనుగా !

॥ సన్నుతించు ॥

2. తానే నిన్ను కోరి - తానే నిన్ను ఎన్నుకొని
తానే తల్లి కడుపులో - తానే నిన్ను నిలబెట్టి (2)
రూపమునిచ్చి, ఉనికినిచ్చి - నిన్ను నిన్నుగా ప్రేమించాడుగా
రూపమునిచ్చి, ఉనికినిచ్చి - నిన్ను నిన్నుగా చేరదీశాడుగా !

॥ సన్నుతించు॥

3. తానే నీ కోసం - తానే ప్రతి అవసరం
తానే తీర్చాలని - తానే కలుగజేసెను అన్ని (2)
పాపము నుండే విడిపించుటకే - నీకై తనయునినే <u>పంపించెనుగా</u>
పాపము నుండే విడిపించుటకే - నీకై తనయుని <u>బలిచేసెనుగా</u>

॥సన్నుతించు॥

పాట - 41

# కనిపించని శత్రువే...

వల్లవి:

కనిపించని శత్రువే - లోనికి వస్తే
కనిపించే మిత్రుడే - దూరముండునే (2)
కన్నవారైనా - కలిసుండరులే
కలవారైనా - కలిసి రారులే (2)

॥ కనిపించని ॥

1. కరుణ లేని కరోనా - రావొద్దంటే
కరచాలనమెవ్వరితో - చేయకుందుము (2)
ఎవరిలోన ఏముందో - తెలియదు మనకు
ముందు జాగ్రత్తనే - కలిగి యుందుము (2)

॥ కనిపించని ॥

2. కరుణలేని పాపమే - రావొద్దంటే
కరచాలనమెవ్వరితో - మనకు వున్నదో? (2)
దుష్టసాంగత్యమే - సర్పము కాదా?
కాటు వేసే ముందుగానే - దూరముందుము (2)

॥ కనిపించని ॥

3. కరుణ లేనివాడు కాదు - మన యేసుడు
కరుణ చూపి సిలువలోన - ప్రాణమిచ్చెను (2)
కనిపించును ఒకరోజు - ఈ స్నేహితుడు
సిద్ధపాటు వున్నవాడు - తనకు మిత్రుడు (2)

॥ కనిపించని ॥

పాట - 42

# ఎవరైనా చూశారా

వల్లవి:

ఎవరైనా చూశారా దీనిని... ఒకటైన సర్వమానవాళిని (2)

1. లోకమంతట మహామ్మారిగా - వ్యాప్తిచెందిన 'కరోనా' ఉండగా (2)
కలిసికట్టుగా అందరూ - యుద్ధమే చేయుచుంటే
కుల, మతాల భేదమే - లేని ఈ కాలాన్నే....

॥ ఎవరైనా ॥

2. మనుష్యులందరూ ఒక్కటేనని - అన్నివేళలా మనకు గుర్తు ఉంటే(2)
సహోదరప్రేమనే - సమాజంలో చూడవచ్చుగా
కుళ్ళు, కుతంత్రాలే - లేకుండా బ్రతుకవచ్చుగా....

॥ ఎవరైనా ॥

3. కొద్దికాలమే ఈ చిన్న జీవితం - కలహమెందక కలిసి ఉండెదం(2)
లోకశాంతి కోసమే - ప్రాణమిచ్చెను యేసే
పాపాశాప భారాన్నే - మన కోసమే మోసెనే....

॥ ఎవరైనా ॥

పాట - 43

# చీకటిలో కూర్చున్న

పల్లవి:

చీకటిలో కూర్చున్న - ప్రజలు అందరు
మరణచ్ఛాయలో ఉన్న - వారందరు (2)
వెలుగునే చూచిరి - అది ఎంతో గొప్పది
ఇది ఎరిగినవారికే - నిత్యజీవమున్నది (2)

॥ చీకటిలో ॥

అ. పల్లవి: ఉదయించెను - నీతి సూర్యుడు
గ్రహియించితే - నీవు ధన్యుడు (2)

1. నజరేతునే విడిచి
జెబూలూను, నఫ్తాలి దేశాలలో - తన అడుగు ఉంచి (2)
యొర్దానుకు ఆవలున్న - తీరాన అన్యజనులు
నివసించు గలిలయ - ప్రాంతాలలోన (2)

॥ ఉదయించెను ॥

2. తనలోని జీవమే - మనకందరికీ వెలుగై
ఉన్నదని నీవు - గ్రహియించాలి (2)
లోకానికి వెలుగైన - ప్రభుయేసును వెంబడిస్తే
జీవపు వెలుగే కలిగి - నీవు వుందువు (2)

॥ ఉదయించెను ॥

పాట - 44

# ఒంటరిగా వుండలేక

పల్లవి:

ఒంటరిగా వుండలేక - వున్నచోట కూర్చోలేక
నీ నీడ తోడుగా వున్నా - వుండలేకపోతున్నావా? (2)

1. అందరితోను వుండటమే - అలవాటైన జీవితమే
అందరు వున్నా చూడలేక - పోతున్నావా? (2)
స్నేహాలే ఏవైనా - బంధాలే ఎన్నున్నా
ఈ లోక జీవితమే - ఒంటరిదని తెలిసుండాలి (2)

॥ ఒంటరిగా ॥

2. అందరివాడు దేవుడే - అందరితో వుండాలనే
అందరికీ తన వాక్యమే - ఇచ్చాడుగా (2)
హనోకు వలె నడిచి - నోవహు వలె మనము
సహవాసమే తనతో - ఒంటరిగా కలిగుందుము (2)

॥ ఒంటరిగా॥

3. అందరివాడు యేసుడే - అందరి కొరకు వచ్చాడే
స్నేహం తానే చేశాడే - చూడాలిగా (2)
స్నేహాన్నే చేయాలంటే - తనకంటే మంచివారు
నీ ముందు ఎవరున్నారో - ఒంటరిగా ఆలోచించు (2)

ముగింపు పల్లవి:

ఒంటరివే నీవు కాదు - నీ స్నేహం యేసుతో వుంటే
ప్రాణమిచ్చినది తానేగా - నువ్వు కావాలని (2)

పాట - 45

# నడువకు, నడువకు

సాకి: ఆ ... దుష్టుల ఆలోచన చొప్పున - పాపులందరు నిలుచు మార్గాన
అపహాసకులందరితో.............................

పల్లవి:

నడువకు, నడువకు - నడవనే నడువకు, నడువకు
నిలువకు, నిలువకు - కూర్చోనే కూర్చోకు (2)
దుష్టుల ఆలోచన చొప్పున - నడువనే నడువకు నడువకు
పాపుల మార్గాన - నిలువనే నిలువకు నిలువకు
అపహాసకులందరితోన - కూర్చోనే కూర్చోకు

॥ నడువకు ॥

1. దేవుని వాక్యమునందు - ఆనందమే పొందుచు
దివారాత్రము దానిని - ధ్యానించువాడే ధన్యుడు (2)
నీటికాలువ యోరను - నాటబడిన చెట్టువలె
ఆకువాడక తన కాలంలో - ఫలమునిచ్చు వృక్షమువలె (2)
అతడు ఉండును - అతడే ఉండును
సఫలమగును - అతడు చేయునదంతా (2)

॥ నడువకు ॥

2. గాలికెగురు పొట్టువలె - దుష్టులందరు ఉందురు
నీతిమంతుల సభలోన - వారికసలు/లే చోటే లేదు (2)
న్యాయమైన విమర్శలోన - దుష్టులెవ్వరు నిలవలేరు
నాశనమునకు నడిపించేదే - దుష్టులందరు ఉన్న మార్గము (2)
దేవుడు ఎరిగినదే - నీతిమంతుల మార్గం
దేవుడు మెచ్చినదే - తన పిల్లలున్న మార్గం (2)

॥ నడువకు ॥

పాట - 46

# సూర్యుడే ఉదయించి

పల్లవి:

సూర్యుడే ఉదయించి - అస్తమించుచుండగా
ఉదయించిన చోటికి - మరలా వచ్చెగా
దక్షిణానికే పోయి - సంచార మార్గాన
తిరిగి వచ్చుట - గాలికున్న ధర్మమే
ఎక్కడ నుండి - నదులన్నీ వచ్చునో
తిరిగి అక్కడికే - వెళ్ళుటను గమనించు (2)

॥ సూర్యుడే ॥

1. కళ్ళముందు ఎందరో ఊహించని విధముగా - చనిపోవుచుండగా
కంటికెంత అందముగా మనముందే తిరిగినా - రాలిపోవుచుండగా (2)
నువ్వు ఇక బొమ్మని - మాకొద్దు పొమ్మని
రాజైనా, పేదైనా - పంపివేయుచున్నామే
అందాల రాణైనా - ఎవరికిక వద్దులే
మన్నైన దేహమే - మంటికే చేరునే

॥ సూర్యుడే ॥

2. కళ్ళముందు దేహంలో కనిపించని విధముగా - ఉన్నది ఎవరు?
కళ్ళముందు దేహాన్ని నడిపించుచున్నది - ప్రతిక్షణమెవరు? (2)
ఆత్మగ నీవే - దేహములో వున్నదే
దేహాన్ని వీడిపోయే - రోజొకటి వుందిలే
మన్నైన దేహమే - మంటికే చేరితే
ఆత్మయిన నీవే - ఏ చోటికి వెళ్ళాలి?

॥ సూర్యుడే ॥

3. కళ్ళముందు కనిపించని అదృశ్య శక్తియే - ఆత్మయిన దేవుడే
కళ్ళముందు వాక్యమే చెప్పుచున్న సత్యమే - నీకు తండ్రి ఆయనే (2)
పిల్లలే ఎవరైనా ఎక్కడికి వెళ్ళినా - తిరిగి ఇంటికే వచ్చుట ధర్మమే
ఆత్మలైన మనమంతా - దేవుని పిల్లలమే
దేవుని యొద్దకే - తిరిగి వెళ్ళుట న్యాయమే

॥ సూర్యుడే ॥

4. కళ్ళముందు తండ్రిని వదిలేసి వచ్చిన - యేసుక్రీస్తునే చూడు
కంటినిండ నిద్రయే లేనంత పనివున్నా - మరువలేదు తండ్రిని (2)
తనపని పూర్తిచేసి - ఆత్మనే అప్పగించి
ఆత్మయిన తండ్రి చెంతకే - చేరెను చూడు నేడు
పాపమే చేయకుండా - క్రీస్తు చెంతనే వుంటూ
ఆత్మనే అప్పగించి పరమ తండ్రినే చేరు

॥ సూర్యుడే ॥

పాట - 47

# మహమ్మారే ఏదైనా...

పల్లవి:

మహమ్మారే ఏదైనా - అపాయమే ఏదున్నా
నరులకు ఈ ధరణిలో - అవకాశమేమున్నది?
ముందస్తుగానే - తెలిసుంటే హెచ్చరికలన్నవి - ముందుంటే
తప్పించుకోవచ్చుగా - తప్పించుకోవచ్చుగా !!

॥ మహమ్మారే ॥

1. ముందుగానే హెచ్చరించినా - ఎవరికి తెలివుండాలి?
ఏదెను వనములో జరిగినది - ఒకసారి ఆలోచించాలి (2)
ప్రళయము ఉందని - హెచ్చరించినా
ఓడను ముందే - నిర్మించినా
ఎవరికి మనసుండాలి? - ఎవరికి మనసుండాలి?

॥ మహమ్మారే ॥

2. బబులోను చెరగూర్చి హెచ్చరించినా - భయమన్నది ఎవరికుండాలి?
నిర్లక్ష్యమన్నది ఎంత ఘోరమో - గమనించి తీరాలి (2)
చరిత్రలోన ఎన్నెన్నో - పాఠాలు నేర్పిస్తూ ముందుండగా
ఆలోచనేముండాలి? ఆలోచనేముండాలి?

॥ మహమ్మారే ॥

3. పాపుల కొరకే పాతాళం - ఆశతో చూస్తున్నది
పాపముగూర్చి హెచ్చరించగా - జాగ్రత్త ఎవరికుండాలి? (2)
పరిశుద్ధులకే పరలోకం - పాపము వీడితె అది తథ్యం
ప్రభుయేసే మోక్షమార్గం - కాదనుకుంటే నరకం

॥ మహమ్మారే ॥

పాట - 48

# సొంతూరు వెళ్ళాలనుంది

**మాటలు:**పొట్ట చేత పట్టుకొని, ఇంటిని విడిచిపెట్టి, దూర ప్రాంతాలకు వెళ్ళిన ఒక సోదరుడు... కరోనా లాక్ డౌన్ కారణంగా తన సొంత ఊరికి వెళ్ళాలని ఉన్నా... తన సొంత వారిని వెళ్ళి చూడాలని ఉన్నా... వెళ్ళలేని తన నిస్సహాయతను - ఈ పాటలో ఎలా చెబుతున్నాడో... ఒకసారి విందామా!!

పల్లవి:

సొంతూరు వెళ్ళాలనుంది - చేరేటి దారేది లేదు !
నా వారు ఎక్కడ ఉన్నా - దారేదైనా... వెళ్ళాలనుంది నాకు (2)

**మాటలు:** లాక్‌డౌన్ కంటే కొద్ది రోజుల ముందు తనకెందుకో... పరిస్థితిని గూర్చి ఒక చిన్న అనుమానం వచ్చింది. అయినా, 'చూద్దాములే' అని అనుకున్నాడు. ఆ చిన్న ఏమారుపాటు ... ఈ రోజు - తనను వెళ్ళలేని స్థితిలో ... నిర్బందించిన విషయాన్ని... గుర్తు తెచ్చుకొంటూ ఉండగా తన గుండెలోని బాధ ఇది !!

**చరణం 1:** అవకాశముండగ ఒకనాడు - ఆలోచనే నాకు రాలేదు
ఈ రోజు... వెళ్ళాలని ఉన్నా - వీలే లేక నా గుండె చెరువాయెనే!
నా వారి కనులు... నన్నే వెతికే - పాదాల పయనం బరువైపోయే
అయ్యయ్యో వెళ్ళేదెలా !!

॥ సొంతూరు ॥

**మాటలు:** అలా బాధపడుతూ ఒంటరిగా ఉండగా - ఒక రోజు... తనకు తెలిసిన ఒక సేవకుడు "మన సొంత దేశం పరలోకమని - ఆ స్వర్గానికి యేసుక్రీస్తు ప్రభువే 'మార్గమని'" చెప్పిన విషయం తనకు గుర్తుకొచ్చింది. 'ఈ రోజు అవకాశం ఉన్నా, నేను నిర్లక్ష్యం చేస్తే

పరలోకమనే తన సొంత దేశానికి - నడిపించే జీవమార్గాన్ని తాను
పట్టించుకోకపోతే ఎలా!' అని గుర్తుకు రాగా... ఆ స్థితిలో - తన
గుండెలోని భయమిది!!

చరణం 2: నా తండ్రి పరలోక దేవుడేగా - నా సొంత దేశము పరమేగా
ప్రభుయేసే... మార్గము తానైతే - కదలిక మరచి శిలలాగ నేనుంటినే!
అవకాశమున్నా ఈ రోజు నాకు - ఆలోచన లేక ... చెప్పాను సాకు
గమ్యాన్ని చేరేదెలా!!

ముగింపు మాటలు:

విన్నారు కదూ! ఈ సోదరునికున్న భయం... మనకూ ఉంటే ఈ రోజు
మనం కూడా... జాగ్రత్త పడి - మన సొంత దేశమైన పరలోకానికి
వెళ్ళుటకు సిద్ధపడదాం!
అక్కడ మన పరమతండ్రి - మనందరి కొరకు ఎదురు చూస్తున్నాడు!
ఇక నిర్ణయం మీదే!

సెలవ్!!